
16వ పేజీలో...

## డబల్ బెడ్రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అందించడమే లక్ష్యం

### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంపై అధికారులతో సమీక్షించిన కలెక్టర్

ఖమ్మం, ఆగస్టు 05, ప్రభాతవార్త

ఖమ్మం జిల్లాలో పెండింగ్ ఉన్న 1132 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అందించడమే లక్ష్యంగా కార్యాచరణ అమలు


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

బుధవారం 06, ఆగష్టు 2025 16 పేజీలు







# ఇదేం పంచాయితీ

## ఫేక్ జిపిఎస్‌తో పంచాయతీ కార్యదర్శులు విధులకు డుమ్మా

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రభాతవార్త :** ఫేక్ జిపిఎస్ యాప్‌తో విధులకు హాజరు కాకుండా,నిర్లక్ష్యంగా వ్యవహరించిన పంచాయతీ కార్యదర్శులు టెక్నాలజీకి వలలో చిక్కారు. ఏ టెక్నాలజీ అయితే వాడి ఇన్ని రోజులు విధులకి ఎగనామం పెట్టారో అదే టెక్నాలజీతో నేడు ఉన్నతాధికారుల ముందు దోషులుగా నిలబడ్డారు. కొందరు గ్రామపంచాయతీ కార్యదర్శుల వ్యవహార శైలి శతకోటి ఉపాయాలకు... అనంతకోటి దరిద్రాలు.. అనే సామెతను గుర్తు చేస్తోంది. ప్రతి గ్రామంలో పాలనకి గ్రామపంచాయతీ కార్యదర్శులే కీలకం... పలు శాఖల సమన్వయంతో గ్రామాభివృద్ధిలో గ్రామపంచాయతీ కార్యదర్శులదే ప్రముఖ పాత్ర ఉంటుంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపుతున్న ఈ ఘటన పై సంబంధిత శాఖ మంత్రి ఆగ్రహంగా ఉన్నారు.

2 లో..

- భద్రాద్రి, ఖమ్మం జిల్లాలలో పంచాయతీ అధికారులు ఉన్నట్టా... లేనట్టా...?
- భద్రాద్రి జిల్లాలో 42 మంది కార్యదర్శులు, 17 మంది పంచాయతీ అధికారులకు కలెక్టర్ షోకాజ్ నోటీసులు
- ఖమ్మం జిల్లాలో 29 మంది కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు
- టెక్నాలజీని దుర్వినియోగం చేసిన కార్యదర్శులు
- ఫేక్ జీపీఎస్ యాప్‌తో అధికారులను మాయ చేసిన యంత్రాగాళ్లు
- పంచాయతీ కార్యదర్శులపై కొరవడిన స్పెషల్ ఆఫీసర్ల పర్యవేక్షణ
- ముగ్గురు మంత్రుల ఇలాఖాలో పంచాయతీ అధికారుల పనితీరు ప్రశ్నార్థకం

- 8వ తరగతి చదివే ఆడపిల్లలకు సైకిల్స్ పంపిణీ
- ఏదులాపురంలో జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి రూ. 110 కోట్లు మంజూరు
- ఏదులాపురం మున్సిపల్ ప్రాంతంలో పర్యటించి పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో సైకిళ్లను పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి



# విద్యా ప్రమాణాలు పెంచేందుకు పటిష్ట చర్యలు

### రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఏదులాపురం మున్సిపాలిటీ, ప్రభాతవార్త :

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ అనుదీప్

2 లో..

# ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయండి


16వ పేజీలో...

### విద్యార్థుల భోజనం అంశంలో మరింత జాగ్రత్తలు తీసుకోవాలి

### ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్

ఖమ్మం, విద్యా విభాగం ఆగస్టు 5, ప్రభాత వార్త :

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆశ్రమ పాఠశాల, పోస్ట్ మెట్రిక్, ప్రీ మెట్రిక్, గురుకులాలు, ఈఎంఆర్ఎస్ పాఠశాలల్లో గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు సరఫరా చేస్తున్న అల్పాహారం, భోజనాల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని, కల్లూరు గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలో జరిగిన పరిణామాలు ఒక హెచ్చరికగా భావించి ఇకముందు ఇటువంటి పరిణామాలు పునరావృతం కాకుండా చూడవలసిన బాధ్యత సంబంధిత ప్రిన్సిపాల్, హెచ్‌ఎం,

## ఇదేం పంచాయతీ..

### (మొదటి పేజీ తరువాయి..)

తెలంగాణ రాష్ట్రంలో పల్లెలను ప్రగతి పరంగా ముందు నిలవాలని నిత్యం అధికారులు సమీక్షలు జరుపుతూనే ఉన్నా... ఆ లక్ష్యం నీరు కారుతోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఖమ్మం జిల్లాలోని కొన్ని గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కాగితాలకే పరిమితమై,ఆ గ్రామ ప్రజల కలలు పగటి కలలుగానే మిగులుతున్నాయి. గ్రామాభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషించాల్సిన కొందరు పంచాయతీ కార్యదర్శుల పనితీరు వల్ల సమస్త పంచాయితీ వ్యవస్థకే మచ్చ తెస్తుంది. భద్రాద్రి,ఖమ్మం జిల్లాలలో పంచాయతీ అధికారులు ఉన్నట్టా... లేనట్టా...ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 71 మంది గ్రామపంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు ఇచ్చారన్న అంశం సామాజిక మాధ్యమాలలో వైరల్ అవుతుంది. పల్లెల అభివృద్ధికి పట్టుకొమ్మలలా నిలవాల్సిన కార్యదర్శుల వ్యవహార శైలిపై ప్రజలు బగ్గుమంటున్నారు. గడచిన కొన్ని నెలలుగా కొన్ని గ్రామాల పరిధిలో కార్యదర్శులు అందుబాటులో ఉండడం లేదని ఎన్నోసార్లు స్థానిక ప్రజలు మండల స్థాయి, జిల్లా స్థాయి అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకున్న నాధుడే లేడు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 471 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. జిల్లా పరిధిలో అధికంగా స్థానికంగా ఏ ఒక్క కార్యదర్శి కూడా నివాసం ఉండటం లేదు.పనిచేసే ప్రాంతానికి దూరంగానే ఉంటున్నారు.గ్రామాలలో శానిటేషన్ పారిశుధ్యం పనులలో స్థానికంగా ఉన్న గ్రామపంచాయతీ కారోబార్ పర్యవేక్షణలో తూతూ మంత్రంగా జరుగుతుంది. ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు కార్యదర్శి తప్పనిసరిగా అందుబాటులో ఉండాలనే ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయి.ప్రతి పనిదినంలో ఉదయం 11 గంటలలోపు ఆ గ్రామపంచాయతీ కార్యదర్శి తన హాజరు నమోదు చేయాలి. గ్రామపంచాయతీలలో విధులు నిర్వహించే కార్యదర్శులు గ్రామపంచాయతీ అభివృద్ధిలో కీలకపాత్ర వహించాలని,ఈ క్రమంలో విధులకు డుమ్మా కొట్టకుండా,సక్రమంగా విధులకు హాజరయ్యేందుకు జిపిఎస్ (గ్లోబల్ పొజిషనింగ్ సిస్టం) తో హాజరు విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ జిపిఎస్ విధానాన్ని గ్రామ పంచయతీ కార్యదర్శి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ప్రాంతాల అక్షాంశాలు(ల్యాటిట్యూడ్), రేఖాంశాలు(లాంగిట్యూడ్) ల నెంబర్ల ఆధారంగా పనిచేస్తుంది. ప్రతిరోజు గ్రామపంచాయతీ పరిధిలో చెత్త సేకరణ, హరితహారం, శానిటేషన్, వైకుంఠధామం, డంపింగ్ యార్డ్ నిర్వహణ వంటి పనులలో విధుల్లో నిమగ్నమై ఉన్న కార్యదర్శులు సెల్ఫీ ఫోటో తీసుకుని తమ హాజరు నమోదు చేసుకోవాలి.టెక్నాలజీతో విధులకు డుమ్మా కొడుతున్న పంచాయతీ కార్యదర్శులు..గ్రామా పంచాయతీల అభివృద్ధి లక్ష్యంగా గత ప్రభుత్వం జిపిఎస్ (గ్లోబల్ పొజిషన్ సిస్టం) ద్వారా పంచాయతీ కార్యదర్శుల హాజరు విధానాన్ని ప్రవేశపెట్టింది. సాంకేతికతో కూడిన ఈ విధానాన్ని కొందరు గ్రామపంచాయతీ కార్యదర్శులు తప్పు దోవ పట్టించారు.మొబైల్ ఫోన్లో ప్లే స్టోర్ నుండి ఫేక్ జిపిఎస్ యాపును డౌన్లోడ్ చేసుకుని సెట్టింగ్లలో అక్షాంశ, రేఖాంశాల సంఖ్యను తాము విదులు నిర్వహించే గ్రామపంచాయతీల్లో నమోదయ్యే అక్షాంశ, రేఖాంశాల సంఖ్యతో మార్చేస్తున్నారు.ఆ సమయంలో వారు తమ సొంత పనులపై ఉన్న, ఇంటి దగ్గరే ఉన్నా అక్కడ నుంచి సెల్ఫీ ఫోటో దిగియాపులో నమోదు చేస్తున్నారు. వారు సెల్ఫీ ఫోటో దిగి అప్లోడ్ చేసిన ఫోటో సరిగ్గా , వారు విధులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ పంచాయతీ పరిసర ప్రాంతాలకు సంబంధించిన అక్షాంశ, రేఖాంశాల సంఖ్యతో పోలి ఉండటంతో వారి హాజరుపై ఉన్నతాధికారులకు అనుమానాలు రావడం లేదు. అతి తెలివి మీరిన పంచాయతీ కార్యదర్శులు మరికొందరు ఇంకో వక్ర మార్గాన్ని ఎంచుకున్నారు..గ్రామపంచాయతీ కార్యదర్శులు ఎప్పుడూ వినియోగించే సిమ్ నెంబర్ కాకుండా, రెండో సిమ్ ఉన్న మొబైల్ ఫోన్లో జిపిఎస్ యాపు డౌన్లోడ్ చేసి, ఆ మొబైల్ ఫోన్ ను పంచాయతీ కారోబార్, మల్టీపర్పస్ కార్మికులకు ఇస్తున్నారు..వారు సెల్ఫీ ఫోటో దిగకుండా గ్రామపంచాయతీ కార్యాలయం,పల్లె ప్రకృతి వనం, నర్సరీలు, అవెన్యూ ప్లాంటేషన్ మెయింటెన్స్,వైకుంఠదామం, డంపింగ్ యార్డు ఫోటోలను తీసి యాప్లో అప్లోడ్ చేస్తుండంతో గ్రామపంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో విధులలో లేకపోయినా ఆన్ లైన్లో వారి హాజరు నమోదవుతుంది. గ్రామపంచాయతీ కార్యదర్శుల హాజరు విధానంపై, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు కానీ, జిల్లాస్థాయి పంచాయతీ అధికారుల పర్యవేక్షణ కొరవడి గ్రామపంచాయతీ కార్యదర్శులు విధులకు వెళ్లకున్నా చెల్లుబాటు అవుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మేజర్ గ్రామపంచాయతీలలో,మారుమూల గ్రామాల్లో సైతం ఈ విషయం బహిరంగమే.ఈ విషయం కొందరు మండల,జిల్లాస్థాయి అధికారులకు తెలిసినా ఇప్పటివరకు లైట్ తీసుకున్నారని ఆరోపణలున్నాయి.



## భూభారతి దరఖాస్తులు విచారణ వేగవంతం చేయాలి

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

భూభారతి దరఖాస్తులు విచారణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.మంగళవారం ఐడిఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుండి భూభారతి దరఖాస్తుల పరిశలశీలనపై తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు పరిశీలించిన భూ భారతి దరఖాస్తులను భూ భారతి పోర్టల్ లో అప్లోడ్ చేయాలని అప్లోడ్ చేసిన దరఖాస్తుల వివరాల నివేదిక అందజేయాలని ఆదేశించారు.పరిశీలించిన దరఖాస్తుల వివరాలను భూ భారతి పోర్టల్ లో అప్లోడ్ చేయవలసి ఉంటుందనీ కాబట్టి ఆలస్యం కాకుండా పూర్తి చేయాలని సూచించారు.ప్రతి సోమవారం భూ భారతి దరఖాస్తు లపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు.ప్రతి దరఖాస్తులును క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి చేయాలని ప్రభుత్వ ఆదేశం ప్రకారం నిర్దేశిత సమయానికి పూర్తి చేయని తహసీల్దార్లు పై చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ రవి, అన్ని మండలాల తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# విపత్కర పరిస్థితులలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**రాష్ట్ర రెవెన్యూ (విపత్తు నిర్వహణ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్.**

**సమ్మక్క సాగర్ బ్యారేజ్ నుక్షేత్ర స్థాయిలో పరిశీలించిన..స్పెషల్ సీఎస్.**

**వరద నివారణకు ప్రణాళిక ఉండాలన్న ఎన్డిఆర్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ దామోదర్ సింగ్.**

**విపత్తులను ఎదుర్కునేందుకు సమర్థవంతమైన ప్రణాళిక సిద్ధమన్న... జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,

ములుగు జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం ఉదయం ములుగు జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కు రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ ఇచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మర్యాదపూర్వకం గా కలిసి పూల మొక్కను అందచేసి స్వాగతం పలికారు.ప్రస్తుత వర్షాకాలం నేపథ్యంలో వరద ముంపు వల్ల రానున్న విపత్తులపైజిల్లాలో అధికారులు తీసుకుంటున్న చెరపై విపత్తు నిర్వహణ స్పెషల్ సిఎస్ వచ్చారని తెలిపారు.

**అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి. అరవింద్ కుమార్, స్పెషల్ సిఎస్.**

కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం సమ్మక్క సాగర్ బ్యారేజ్ ను స్పెషల్ సిఎస్ అరవింద్ కుమార్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,ఐటిడిఏ పిఓ చిత్రమిశ్రాతో కలసి పరిశీలించారు.ఏటూరునాగారం ఐటిడిఏ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా



కలెక్టర్ దివాకర టి.ఎస్, ఐటిడిఏ పిఓ చిత్రమిశ్రా, ఏఎస్పి శివంఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్ మహేందర్ జి లతో కలిసి వర్షాకాలంలో వరద ముంపు ప్రభావిత ప్రాంతాల్లో తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు.గతంలో వరద ముంపు సమయంలో ప్రజలు పడిన ఇబ్బందులు పునరావృతం కాకుండా చూడాలన్నారు.వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రాణ, నష్టం జరుగకుండా చర్యలు చేపట్టాలన్నారు. సకాలంలో స్పందించకపోతే చిన్న సమస్య కూడా పెద్ద విపత్తుగా మారే ప్రమాదం ఉందని అధికారులను హెచ్చరించారు.

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లాలో ఎన్డిఆర్ఎఫ్, జిల్లా అగ్నిమాపక శాఖ బృందాలు ముంపు ప్రాంతాల నుండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సమన్వయంతో చర్యలుతీసుకోవాలన్నారు. ఆధికారులతో వాట్స్అప్ గ్రూప్ ఏర్పాటుచేసి అప్రమత్తంగా ఉంటూ చర్యలు చేపట్టాలన్నారు. సీజన్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున తాగునీరు కలుషితం కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.

**విద్యార్థులతో కలిసిమధ్యాహ్నం భోజనం చేసిన ....స్పెషల్ సీఎస్.**

ఏటూర్ నాగారం మండల కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాల ను స్పెషల్ సీఎస్, కలెక్టర్, పి ఓ తో కలిసి సందర్శించి, వంటశాల, ఆహారం నాణ్యత, స్టోర్ రూము, కూరగాయలు నిల్వలు, హాజరు పట్టిక, ఆహారం నాణ్యతపై విద్యార్థులు వ్రాసిన ఫీడ్ బ్యాక్, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు.విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని సూచించారు..

**వరద నివారణకు ప్రణాళిక ఉండాలి. దామోదర్ సింగ్,**



ఎన్డిఆర్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్.ముందస్తుగా వరద నివారణ ప్రణాళికలను రూపొందించినప్పుడు సునాయసంగా వరదనుండి ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవచ్చునని అన్నారు.

**విపత్తులను ఎదుర్కునేందుకు సమర్థవంతమైన ప్రణాళిక సిద్ధం. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్,**

వర్షాకాలంలో తక్షణ చర్యలకు అవసరమైన సిబ్బంది,వాహనాలు సిద్ధంగా ఉంచడం జరిగిందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ముందుగానే సమర్థవంతమైన ప్రణాళికతో ఉన్నట్లు తెలిపారు. సత్వర సహాయార్థం జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. జిల్లాలో ఎన్డిఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ బృందాలతో సేవలు వినియోగించుకోనున్నట్లు తెలిపారు.లోతట్టు ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి ఎప్పటికప్పుడు సానిటేషన్ నిర్వహణతో పాటు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టడానికి అధికారులు సిద్ధంగా ఉన్నారన్నారు.లోతట్టు ప్రాంతాల్లో తాగునీటి కలిషితం కాకుండా ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు తెలిపారు.భారీ వర్షాలు కురిసే క్రమంలో ప్రజలను సురక్షితంగా పునరావాస కేంద్రాలకు తరలించి వారికి బెడ్ షీట్లు ఆహారం అందించేలా ముందస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.శిథిల భవనాలకు నోటీసులు జారీ,వారిని తక్షణమే ఖాళీ చేయించడం జరుగుతున్నదని అన్నారుపిఓ చిత్ర మిశ్రా మాట్లాడుతూ ఐటిడిఏ కార్యాలయంలో టోల్ ఫ్రీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందనీ, వర్షానికి సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఉన్న సత్వరమే సహాయం అందించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ సిఎస్ అరవింద్ కుమార్, జిల్లా కలెక్టర్,ఆర్డీఓ వెంకటేష్,ఏపిఓ వసంతరావు, జిల్లా ఇరిగేషన్ శాఖ అధికారి అప్పల నాయుడు, పంచాయితి రాజ్ ,అగ్నిమాపక ,ఆర్ డబ్లు ఎస్, అగ్రికల్చర్, సివిల్ సప్లై, విద్యుత్, వైద్య అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు కేజీల గంజాయి స్వాధీనం

**- మైనర్‌తో సహా ముగ్గురిని రిమాండ్‌కుతరలించిన పోలీసులు**

**మధిర ఆగస్టు 5 ప్రభాతవార్త:**



మధిరలో గంజాయిని తీసుకువచ్చి విక్రయాలు చేస్తున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించి నాలుగు కేజీల గంజాయిని ఒక మైనర్ తో పాటు మరో ఇరువురు వ్యక్తులను మధిర టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మధిర పట్టణ సీఐ దోమల రమేష్ తెలిపిన వివరాల మేరకు ఒరిస్సా రాష్ట్రం సీలేరు ఏరియా పుష్ప లంక గ్రామం నుండి గంజాయిని తీసుకొని వచ్చి మధిర పట్టణంతో పాటు పరిసర గ్రామాల్లో వినియోగదారులకు అమ్ముటకు సిద్ధంగా ఉంచారని అందిన విశ్వసనీయ సమాచారంపై మధిర టౌన్ ఎస్ఐ ఎం.కిషోర్ కుమార్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తో రెక్కీ నిర్వహించి గంజాయిని అమ్ముటకు తీసుకొని వెళుతున్న భూక్య అనూష్ నాయక్(21), కుంచం గోపీచంద్(23), తో పాటు ఒక మైనర్ బాలుడిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి సుమారు రూ. 2లక్షల రూపాయల విలువగల 4 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని పంచనామా నిర్వహించినట్లు సీఐ తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు, వారిని కోర్టు ఎదుట హాజరుపర్చగా కోర్టు డిమాండ్ విధించినట్లు సీఐ తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ అదనపు ఎస్ఐ చంద్రశేఖర్, కానిస్టేబుల్ లు గుర్నాథం కృష్ణయ్య సుధాకర్ ఉన్నారు.

## విద్యుత్ శాఖ ఏఈ భాస్కర్ సస్పెండ్

**తిరుమలాయపాలెం, ఆగస్టు 05(ప్రభాతవార్త):**

విద్యుత్ మోటర్ కనెక్షన్ కొరకు వెళ్లిన రైతుల వద్ద నుండి లంచం డిమాండ్ చేశాడనే ఫిర్యాదుతో విచారణ చేసి విద్యుత్ అధికారును సస్పెండ్ చేసిన సంఘటన మంగళవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని చంద్రు తండా గ్రామపంచాయతీ చింతల్ తండాలోని రైతులు వ్యవసాయ మోటార్ కొత్త కనెక్షన్ కోసం భాస్కర్ రావు, అనే ఏఈ వద్దకు వెళ్ళగా ఆయన రైతుల వద్ద నుండి 90 వేలు లంచం డిమాండ్ చేసినట్టు అధికారులకు రైతులు ఫిర్యాదు చేయగా,రైతుల ఫిర్యాదుతో విచారణ జరిపిన అధికారులు, ఏఈ అవినీతికి పాల్పడినట్టుగా నిర్ధారణ చేసి సస్పెండ్ చేసినట్లు ఆ శాఖ అధికారులు తెలిపారు. ఇదే మండలం జింకలగూడెం గ్రామానికి చెందిన సైదా వద్ద కూడా మోటార్ కనెక్షన్ కి రూ. 25,000/ లంచం తీసుకొని, మోటార్ కనెక్షన్ ఇవ్వకుండా వారిని ఇబ్బందులకు గురి చేసాడని ఆరోపణలు కూడా ఎదుర్కొన్నారు.గతంలో పనిచేసిన రవికుమార్ బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో వచ్చి తొమ్మిది నెలల కాలంలోనే అవినీతికి పాల్పడి సస్పెండ్ కావటం ఆశ్చర్యకరం.

## ఇద్దరు అధికారుల సస్పెండ్

**- టీజీఎన్పీడీసీఎల్ యాజమాన్యం ప్రకటన**

**ఖమ్మం, ఆగస్టు 05, ప్రభాతవార్త :**

ఖమ్మం సర్కిల్‌లోని తిరుమలాయపాలెంలో పనిచేస్తున్న అసిస్టెంట్ ఇంజనీర్ ఆర్. భాస్కరరావు, ఏ. ఎల్.ఎం.యు. జగత్ జీవన్ లు అవినీతికి పాల్పడడంతో సస్పెండ్ చేస్తూ టీజీఎన్పీడీసీఎల్ యాజమాన్యం తెలిపింది. చింతల్ తండా రైతులు కొత్త వ్యవసాయ సర్వీసుకు దరఖాస్తు చేసుకోగా, మంజూరు చేసే విషయంలో లక్ష రూపాయలు డిమాండ్ చేసి రూపాయలు 90,000 తీసుకున్నట్లు విజిలెన్స్ ఎంక్వయిరీ లో వెల్లడైందని పేర్కొన్నారు. వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందించే విషయంలో ఎటువంటి అవినీతి ఆరోపణలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా టీజీ ఎన్పీడీసీఎల్ యాజమాన్యం తెలిపింది. అర్. భాస్కర్ రావు, యు. జగత్ జీవన్ పై డిపార్ట్మెంటల్ ఎంక్వయిరీ చేపడుతున్నామని స్పష్టం చేసింది. ఎవరైనా అవినీతికి పాల్పడితే తెలియజేయాలని ఈ సందర్భంగా యాజమాన్యం కోరింది. ఫోన్ నెంబర్ 9281033233 లో సంప్రదించాలని తెలిపింది.

## చెక్ బౌన్స్ కేసుల్లో ఇద్దరికీ జైలు శిక్ష..

**- పరిహారం చెల్లించాలంటూ జడ్జి తీర్పు**

**సత్తుపల్లి ఆగస్టు5 ప్రభాతవార్త :**

చెక్ బౌన్స్ కేసులో పెనుబల్లి మండలానికి చెందిన ఓ వ్యక్తికి సత్తుపల్లి ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి బి.ఎస్.ఎన్ సుమబాల ఏడాది జైలు శిక్షతో పాటుగా రూ. 13 లక్షల పరిహారం ఇవ్వాలంటూ మంగళవారం తీర్పునిచ్చింది. సత్తుపల్లి పట్టణానికి చెందిన తోట గణేష్ 2011 జనవరి 10వ తేదీన పెనుబల్లి మండలం కారయిగూడెం గ్రామానికి చెందిన రాధాకృష్ణకు రూ.9 లక్షలు అప్పుగా ఇవ్వగా, 2012 ఆగస్ట్ 3 వ తేదీన రాధక్రిష్ణ రూ.9 లక్షలకు ఇచ్చిన చెక్కు బౌన్స్ అవడంతో సీనియర్ న్యాయవాది పిన్నం జానకి రామరావు ద్వారా కేసు ఫైల్ చేయగా మంగళవారం రాధాకృష్ణ కు ఏడాది జైలు శిక్షతో పాటు రూ 13 లక్షల పరిహారం చెల్లించాలంటూ తీర్పు నిచ్చింది, నగదు చెల్లించని పక్షంలో మరో ఏడాది జైలు శిక్ష అమలు చేయబడుతుందనీ కోర్టు తీర్పునిచ్చింది. డిఫెన్స్ న్యాయవాది గా ఏ పి పి ఇమామ్ వలి వ్యవహరించారు. 4 నెలల జైలు...4లక్షల పరిహారం... సత్తుపల్లి మండల పరిధిలోని కిష్టాపురం గ్రామానికి చెందిన హసావత్ చిట్టెమ్మ కు ఏపీ రాష్ట్ర వత్సవాయి గ్రామానికి చెందిన దండమూడి బసవ పూర్ణ చందర్ రావు అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు అప్పుగా తీసుకున్న మొత్తం ఇవ్వక పోవడంతో సీనియర్ న్యాయవాది మాయర రమేష్ ను ఆశ్రయించి కేసు నమోదు చేసింది. ఈ చెల్లని చెక్కు ఇచ్చిన కేసులో ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి బిఎస్ఎన్ సుమబాల ఉపాధ్యాయుడికి 4నెలలు జైలు శిక్షతో పాటుగా రూ.4 లక్షలు పరిహారం చెల్లించాలంటూ తీర్పు నిచ్చింది. పరిహారం చెల్లించని పక్షంలో మరో 8 నెలలు జైలు శిక్ష అమలు చేయల్సిందిగా తీర్పులో పేర్కొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

**- యూఎస్పీసీ డిమాండ్**

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 5 - ప్రభాతవార్త:**





ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యు.ఎస్.పి.సి) ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద విద్యా రంగ మరియు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నా చౌక్ నందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్, టిపిటిఎఫ్ సంఘాలు పాల్గొనడం జరిగింది.ఈ ధర్నా కార్యక్రమంనకు వి.వరలక్ష్మి, జి.హరిలాల్ అధ్యక్ష వర్గంగా ఉండి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు టీఎస్ యుటిఎఫ్,టిపిటిఎఫ్ నుండి ఎం.వెంకటేశ్వర్లు, బి.రాజు పాల్గొని మాట్లాడటం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉపాధ్యాయులకు ప్రమోషన్లు బదిలీలు చేపట్టాలని,అక్రమ డిప్యూటేషన్లు రద్దు చేయాలని,5571 ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పోస్టులు మంజూరు చేయాలని,బిఈడి అర్హత కలిగిన వారికి కూడా ప్రాథమిక పాఠశాల హెచ్ఎంలుగా పదోన్నతి కల్పించాలని, 2008 కాంట్రాక్టు ఉపాధ్యాయులకు 12 నెలల వేతనం చెల్లించాలని,పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను వెంటనే విడుదల చేయాలని,పిఆర్సి నివేదిక తెప్పించుకొని 01 -07-2023 నుండి అమలు చేయాలని,సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఈ కుబేర్ లో ఉన్న పెండింగ్ బిల్లులన్నీ క్లియర్ చేయాలని,జీవో 25ను సవరించి ప్రతి ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలని,40 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలని,గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలలో పండిట్,పిఈటి పోస్టులను అప్గ్రేడ్ చేసి పదోన్నతులు ఇవ్వాలని,కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలల్లో రెగ్యులర్ పోస్టులను మంజూరు చేయాలని,ప్రమోషన్స్ సందర్భంగా ఉన్నటువంటి అన్ని ఖాళీలను ప్రదర్శించాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌కు సమస్యలతో కూడిన మెమోరాండంను ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు టీఎస్ యుటిఎఫ్ నుండి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ఎం.రాజయ్య వి.వరలక్ష్మి, జిల్లా కోశాధికారి ఎస్.వెంకటేశ్వర్లు,రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్.కృష్ణ, జిల్లా కార్యదర్శిలు ఆర్.రమేష్ కుమార్,ఎస్.విజయ్ కుమార్,బి.రాంబాబు,బి.రాము, ఎస్కె పాషా, ఆశాలత, సత్యశ్రీ, టిపిటిఎఫ్ సంఘం నుండి జిల్లా అధ్యక్షులు జి.హరిలాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజు, జిల్లా ఉపాధ్యక్షులు పి.గంగరాజు, జిల్లా కార్యదర్శులు బి.హనుమంతు, డి.ఉమాదేవి, ఎండి ఆసియా సుల్తానా, రాష్ట్ర కౌన్సిలర్స్ బి.ప్రసాద్ రావు, కె.మాధవరెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎ.రామ్ చంద్,కె.నరసయ్య, బి.రామరాజు, మాధవరెడ్డి, చెన్నారావు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## గంగారం బెటాలియన్ కానిస్టేబుల్ మృతి..

**సత్తుపల్లి ఆగస్టు 5 ప్రభాతవార్త :**



సత్తుపల్లి మండలం బి గంగారం 15వ గిరిజన బెటాలియన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న అల్లం బాలరాజు మృతి చెందినట్లు ఆలస్యంగా వెలుగజేసింది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం గంగారం బెటాలియన్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న పిసి 1215 అల్లం బాలరాజు (40) బేతుపల్లి గ్రామంలో ఇల్లు ద్దెకు తీసుకొని ఒక్కడే నివాసం ఉంటున్నాడని, గత ఏడాది క్రితం భార్య, భర్తల మధ్య వివాదం చోటు చేసుకోవడంతో భార్య పిల్లలతో కలిసి పుట్టింటికి వెళ్ళిపోయిందని తెలిపారు. కొంతకాలంగా మద్యానికి బానిసైన అల్లం బాలరాజు మద్యం మత్తులో గత రెండు రోజుల క్రితం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇంటి నుంచి దుర్వాసన రావడంతో ఇంటి యజమాని, చుట్టుపక్కల వారు గమనించి బెటాలియన్ సిబ్బందికి సమాచారం ఇవ్వగా అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. ములుగు జిల్లాకు చెందిన కానిస్టేబుల్ బాలరాజు కుటుంబ సభ్యులకు వివరాలు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఈ సంఘటనపై సత్తుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## విద్యుదాఘాతంతో రైతు మృతి

**గుండాల, ఆగస్టు 5 ప్రభాతవార్త :**



విద్యుదాఘాతంతో రైతు మృతి చెందిన సంఘటన మంగళవారం మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని వెన్నెల బైలు గ్రామానికి చెందిన పర్షిక రాజు (30) ఉదయం ద్విచక్ర వాహనంపై తన మొక్కజొన్న చేను వద్దకు వెళుతున్న క్రమంలో 33 కెవి విద్యుత్ తీగ పడి ఉండటాన్ని గమనించక పోవడంతో విద్యుత్ వైర్ ద్విచక్ర వాహనానికి తగిలి విద్యుదాఘాతానికి గురై ద్విచక్ర వాహనంతో సహా మంటలంటుకొని మృతి చెందాడు. సంఘటనా స్థలానికి కొమరారం ఎస్సై పఠాన్ నాగుల్ మీరా ఖాన్ సందర్శించి పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఇల్లందు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతునికి భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. అతని మృతితో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల నిండు ప్రాణాలు పోయాయని సంబంధిత బాధితుడికి న్యాయం చేయాలని, మృతుని కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని సిపిఐ ఎంఎల్ (న్యూ డెమోక్రసీ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవు నూరి మధు, సిపిఐ ఎంఎల్( మాస్ లైన్) నాయకులు కొమరం శాంతయ్య, తుడుం దెబ్బ గుండాల మండల అధ్యక్షులు గోవింద నరసింహారావు , డిఎస్పి జిల్లా నాయకులు బొమ్మెర రాంబాబు తదితరులు డిమాండ్ చేశారు.

## ఇద్దరి పిల్లలతో వివాహిత అదృశ్యం

**అశ్వాపురం(ప్రభాతవార్త) :**



ఆదివారం రోజున అమెర్ధ గ్రామానికి చెందిన శ్యామల రవి భార్య లావణ్య(25) తన ఇద్దరు పిల్లలతోటి ఉదయం 9 గంటలకు మణుగూరు ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి వస్తానని ఆమె భర్త శ్యామల రవికి చెప్పి ఇంటి నుండి వెళ్లితిరిగి ఇంటికి సాయంత్రం అయినా రాకపోవడంతో మంగళవారం వరకు ఆమె గురించి వెతికి భార్య శ్యామల లావణ్య మరియు ఇద్దరు పిల్లల ఆ ఆచూకీ గురించి అశ్వాపురం పోలీసుస్టేషన్ లో పిర్యాదు జరిగింది.ఎస్సై మధు ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

దుమ్ముగూడెం ప్రభాతవార్త:





భద్రాచలం నియోజకవర్గం దుమ్ముగూడెం మండలంలో ఎమ్మార్వో ఆఫీస్ నందు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు దుమ్ముగూడెం మండలంలోని ప్రజలకు నూతనంగా రేషన్ కార్డులు మంజూరైన అర్హులకు ఎమ్మార్వో అశోక్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అనంతరం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుని ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి తెల్లం సీతమ్మ, ఎంపీడీవో వివేక్ రావు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఆదివాసి గూడాలలో ఆగస్టు 9న ఆకుపచ్చ జెండా ఎగరాలి

### - ఏఎస్‌పి ఏవిఎస్పి పిలుపు



దుమ్ముగూడెం ప్రభాతవార్త:

దుమ్ముగూడెం మండల ఆఫీస్ పరిధిలో ఏర్పాటైన అత్యవసర సమావేశంలో ఏ ఎస్ పి జిల్లా జాయింట్ సెక్రెటరీ సొందె మల్లుదొర మాట్లాడుతూ ఈ నెల 9న జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క ఆదివాసి గూడెంలో పండగ లా జరుపుకోవాలని ఈ ఒక దినోత్సవాన్ని విజయవంతంగా చేయాలని కోరారు ఆదివాసి సాంస్కృతి సాంప్రదాయాలతో డోలు సన్నాయిల మోతలతో ఆదివాసి గ్రామ పటేల పెద్దలు ఆధ్వర్యంలో ఏజెన్సీ షెడ్యూలు ప్రాంత పరిధిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా భద్రాచలం డివిజన్ ఆదివాసి మండలాల వ్యాప్తంగా ఆదివాసి యువత చిన్న పెద్ద ఆదివాసి బిడ్డలు సమిష్టిగా ఆరోజు ఆదివాసి గ్రామాలలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ పండగ వాతావరణం నెలకొనాలని ఆదివాసులందరూ ఒకటి ఈ యొక్క ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడానికి కదలాలని పిలుపునిచ్చారు. ఆరోజున ఆదివాసిల పండగ కొరకు ప్రభుత్వం సెలవు దినం గా ప్రకటించాలని డిమాండ్ చేశారు ఈ యొక్క దినోత్సవ కార్యక్రమానికి సంబంధించిన చరిత్రను తెలుసుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్క ఆదివాసి బిడ్డకి ఉందని గమనించాల్సిన పరిస్థితి చేసుకోవాలని అన్నారు ఏజెన్సీ మండలాల్లో ప్రపంచ ఆదివాసి దినోత్సవం జరుపుకోవడానికి పెండింగ్ అనేది ప్రభుత్వం ఏజెన్సీ పాస్ పిఒ గారు ఏర్పాటు చేయాలి అదేవిధంగా ట్రైబల్ అధికారులు ఏజెన్సీ మండలాల్లో పనిచేస్తున్న మండల అధికారులు అధికారికంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జరుపుకోవాలని కోరారు ఈ సమావేశ కార్యక్రమంలో భద్రాచలం డివిజన్ నాయకులు కారం గోపాల్ కోరం మురళి రాజు దుమ్ముగూడెం మండల నాయకులు సోడి సుశాంత్ కారు వినీత్ సురేష్ ప్రసాద్ వీరు రాంబాయమ్మ సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ అధికారులపై చర్య తీసుకోవాలి: సిపిఎం

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



పోడు భూములో పత్తి మొక్కలు పీకేసారని మాజీ ఎంపీ మీడియం బాబురావు, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య తో కలిసి ఐటిడిఏ పిఓ దగ్గరికి వెళ్లి వినతి పత్రం ఇచ్చిన గడ్డోరు గడ్డ గిరిజనులను మళ్ళీ పిఒ దగ్గరకు వెళ్ళాలని సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో దాడి చేసి కొట్టడం దుర్మార్గమని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీకృష్ణ మర్మం చంద్రయ్య అన్నారు. పర్ణశాల సెక్షన్ సౌత్ బీట్ కంపార్ట్మెంట్ నెంబర్ 5859 లో గడ్డోరుగట్టకు చెందిన గిరిజనులు 2005 నుంచి సాగులో ఉన్నారు. వారి మీద పోడు కేసులు ఉన్నాయి. కొంతమంది మీద ఆరు కేసులు దాకా ఉన్నాయి. అయినా ఆ భూమి లోకి వెళ్లొద్దంటూ ఫారెస్ట్ అధికారులు వేధింపులకు గురి చేయటం, దాడి చేసి ఆడవారిని కూడా కొట్టడం, ఫోటోలు తీయకుండా సెల్ ఫోన్ లు లాక్కుని వెళ్లడం, మొక్కలు పీకేయటం చేస్తున్నారని ఐటీడీఏ పీవో కి కంప్లైంట్ ఇచ్చిన కొద్ది గంటల్లోనే మళ్లీ దాడి చేయడం దారుణమని వారన్నారు. దెబ్బలు తగిలిన వారిని ఈరోజు మళ్లీ హాస్పిటల్ చూపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐటీడీఏ పీవో వారి మీద సుమోటోగా కేసులు పెట్టాలని కోరారు. ఇట్లాంటి అక్రమ దాడులను సిపిఎం ఖండిస్తుందని ప్రపంచ ఆదివాసి దినోత్సవం జరుపుకునే రోజులలో గిరిజనులు దెబ్బలు తినడం బాధాకరమని వారన్నారు. దెబ్బలుతిన్న కుంజా జోగయ్య, మిడియం తులసమ్మ, సోడి రమణ, కణితి జయమ్మ ల ను పరామర్శించారు. కార్యక్రమంలో కురసం గోపాల్, మడకం తిరుపతమ్మ, మట్ట నరసింహారావు, మడకం జోగయ్య, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఫేక్ అటెండెన్స్‌పై పలువురు కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ...

బూర్గంపహాడ్, ఆగస్టు 6, ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శుల ఫేక్ అటెండెన్స్ లో పలువురు కార్యదర్శులను సస్పెండ్ చేస్తూ మరికొందరికి షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరిగింది. ఈ క్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఫేక్ అటెండెన్స్ విషయంలో కలెక్టర్ జితేష్ పాటిల్ పంచాయతీ కార్యదర్శుల విషయంలో సీరియస్ అయ్యారు. జిల్లావ్యాప్తంగా 42 మంది పంచాయతీ కార్యదర్శులకు మంగళవారం షోకాస్ నోటీసులు జారీ చేశారు. ఇందులో భాగంగా మండలంలో పలువురు పంచాయతీ కార్యదర్శులు అయిన పినపాక పట్టి నగర్ గ్రామపంచాయతీ కార్యదర్శి బి. విజయ్ కుమార్, సారపాక పంచాయతీ ఈవో కే .మహేష్, బూర్గంపహాడ్ పంచాయతీ ఈవో బి. ప్రభాకర్, కోయగూడెం పంచాయతీ కార్యదర్శి డి. శ్రీకాంత్, తాళ్ల గొమ్మూరు పంచాయతీ కార్యదర్శి టీ. మురళీకృష్ణ, లక్ష్మీపురం పంచాయతీ కార్యదర్శి బి విజయ్ కుమార్ లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. పంచాయతీ లలో రోజువారి పనులలో సమయానికి విధులలో హాజరు కాకపోవడం ఫేక్ అటెండెన్స్ వేయించడంతో షోకాస్ నోటీసులు జారీ చేశారు కాక పంచాయతీ కార్యదర్శుల విధుల పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహించడంతో ఇన్చార్జి ఎంపిఓ బాలయ్యకు షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు తెలుస్తోంది.

## అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రసన్న వేడుకలు

బూర్గంపహాడ్, ఆగస్టు,6, ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ ప్రాజెక్ట్ పరిధిలోని మోరంపల్లిబంజర్ సెక్టార్లో గల రేపల్లెగడ్డ అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా అన్నప్రసన్న వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ స్వరాజ్యం మాట్లాడుతూ తల్లులకు అదనపు ఆహారం గురించి వివరించారు. అలాగే తల్లి బిడ్డల అనుబంధం తల్లిపాలు పట్టించడంపై అవగాహన కల్పించారు. తల్లిపాలు సేవించడంతో ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని, పోషకాలు ఉంటాయని తెలిపారు. శిశువులకు వ్యాధి నిరోధిక టీకాగా పని చేస్తాయని, పిల్లల జీర్ణాశయాన్ని శుభ్రపరచడం, కామెర్ల వ్యాధి నుండి రక్షిస్తాయన్నారు. గ్రామంలో ర్యాలీ చేపట్టి ప్రజలను చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఎం సరిత, కే భారతి, ఎం బోడమ్మ, అంగన్వాడీ ఆశా వర్కర్ జోగమ్మ, అంగన్వాడీ హెల్పర్ రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఆఫీస్ బేరర్‌గా ఎడమకంటి



బూర్గంపహాడ్, ఆగస్టు 6, ప్రభాతవార్త :

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ యూత్ ఆఫీస్ బేరర్ గా పినపాక నియోజకవర్గం ఎడమ కంటి సుధాకర్ రెడ్డి ఎంపికయ్యారు. ఈ మేరకు మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ యూత్ కాంగ్రెస్ వింగ్ ఆఫీస్ బేరర్ గా ఎంపిక చేయడం పట్ల యూత్ అధ్యక్షులు శివ చరణ్ రెడ్డికి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తనమీద నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ పార్టీ అభివృద్ధికి యూత్ కాంగ్రెస్ అభ్యున్నతకు తోడ్పడుతానని అన్నారు. ఆఫీస్ బేరర్ గా ఎన్నికవ్వడంతో నియోజకవర్గ వ్యాప్తంగా యువజన కాంగ్రెస్ నాయకులు, ఆయన అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు.




## పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసిన తహసిల్దార్

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు మంగళవారం దుమ్ముగూడెం మండల తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ సందర్శించారు. లక్ష్మీనగరం ఎంపీపీఎస్ పాఠశాల నందు పిల్లలకు నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దారు మాట్లాడుతూ పిల్లలను మరింత బాగా చదువుకొని తల్లిదండ్రులకు ఊరికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ కల్లూరు వెంకటేశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్,రికార్డు అసిస్టెంట్ యాదగిరి కార్యాలయ సిబ్బంది , పాఠశాల ఉపాధ్యాయులు బొడ్డు నాగేశ్వరరావు, హైమావతి, లక్ష్మీనగరం గ్రామ పెద్దలు మోటుపల్లి నటరాజ స్వామి, గుడ్ల తాతారావు, పిలక వెంకటరమణారెడ్డి, గ్రామ యువత సందీప్ రెడ్డి, దల్లి వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దాతలు స్పందించాలి

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



దుమ్ముగూడెం మండలంలోని కాశీ నగరం గ్రామంలో గల అతి నిరుపేద కుటుంబానికి చెందిన పూనెం లక్ష్మయ్య జానకమ్మ దంపతులది రెక్కాడితే గాని డొక్కాడని దీనస్థితి. కడు పేదరికం పూట గడవడం కోసం రోజు కూలికి వెళ్లాల్సిందే. ఒక మారుమూల ప్రాంతం కావడం వలన అమాయక మనస్తత్వం. పట్టణం పోయి వైద్యం కోసం మందులు కొనే స్థితిలో కూడా లేని పరిస్థితి .పూనెం లక్ష్మయ్య ఎడమ కాలుకు 3 నెలల క్రితం చిన్న పుండు అయ్యింది. తెలిసో తెలియకో కొన్ని మందులు వాడినా తగ్గలేదు.షుగర్ ఉండడం వలన ఇంకా పెద్ద పుండు అయ్యింది.షుగర్ వ్యాధి అంటే ఏంటో కూడా తెలియదు కాలు పూర్తిగా మేసేసింది. పురుగులు పట్టి విపరీతమైన నొప్పి వచ్చి నిద్రలేని రాత్రులు ఎన్నో గడిపాడు. చివరకు పురుగులు పట్టి ఉండటంతో లోపలి ఎముక తెల్లగా కనిపిస్తుందని భయంతో భద్రాచలంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చూపించగా పుండు శరీరం మొత్తం పాకే అవకాశం ఉంది కాబట్టి కాలు తీసివేయాలి లేదా మాంసపు కండ పెట్టాలి ఈ చికిత్స చేయడానికి రెండు మూడు లక్షలు అవ్వొచ్చు అని వైద్య పరీక్షలు నిర్వహించి నిర్ధారించిన సంబంధిత వైద్యులు తెలిపారు. లక్షలు పెట్టి చికిత్స చేయించుకునే స్తోమత లేని లక్ష్మయ్య తన కాలును తీసివేయండి అని చెప్పాడు.సంబంధిత వైద్యులు శస్త్ర చికిత్స ద్వారా పాడైన కాలుని తొలగించారు. ఇప్పటి వరకు 40 వేలకు పైగా అప్పు చేసి ఆసుపత్రి బిల్లు చెల్లించారు.ఇంకా 20 రోజుల పాటు హాస్పిటల్లోనే ఉండాలి వేళల్లో మందుల ఖర్చులు, రూమ్ రెంటుకు చాలా డబ్బు అవసరం. వీరి ఇబ్బందులు చూసిన స్థానికంగా గల బ్యూటిఫుల్ లైఫ్ అసోసియేషన్ గౌరవ సభ్యురాలు కుంజా నాగలక్ష్మి చలించిపోయారు.వారికి ఏదో ఒక రకంగా అండగా నిలబడాలనే ఉద్దేశంతో వారి బిఎల్ఏ నిర్వాహకుల దృష్టికి తీసుకువెళ్ళగా స్పందించిన నిర్వాహకులు రోగి కుటుంబానికి ధైర్యం చెప్పి వారి సభ్యుల ఆర్థిక సహకారంతో సభ్యులందరి తరఫున వైద్య ఖర్చుల నిమిత్తం 2000/రూ విరాళంగా ఇచ్చారు.బిఎల్ఏ సభ్యురాలు కుంజా నాగలక్ష్మి కూడా తన వంతు బాధ్యతగా ఒక రూ 1000/ కలిపి మొత్తం రూ 3000/ నగదును రోగి దంపతుల చేతికి అందించింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... సాటి మనిషి కష్టాల్లో ఉన్నప్పుడే ప్రతి మనిషి చేతనైన సాయం చేసి మానవత్వాన్ని కాపాడాలని కోరారు.మంచి మనసున్న దాతలు మానవత్వంతో చేయందించి తమ దాతృత్వాన్ని చాటాలని దాతలకు పిలుపునిచ్చారు.

# కాళేశ్వరంపై కాంగ్రెస్ నాయకుల కుట్ర

**- బీఆర్ఎస్‌నాయకులకు వివరించిన మాజీ మంత్రి హరీష్‌రావు**

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 5 - ప్రభాతవార్త:**

కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న కుట్రను, ప్రాజెక్టు గురించి వాస్తవాలను మంగళవారం హైదరాబాద్ తెలంగాణ భవన్ వేదికగా మాజీ మంత్రి హరీష్ రావు పార్టీ శ్రేణులకు వివరించారు. ఇందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన వర్చువల్ అవగాహన సదస్సుకు పార్టీ శ్రేణులతో కలిసి కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ హాజరయ్యారు. ఈ



కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఖాజా భక్ష్, రామిళ్ళ మధు, పూర్ణచందర్, బాబా, నాగరాజు, బన్ను యూత్ సభ్యులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# పి.వి.ఎన్ కాలనీలో కార్ షెడ్ నిర్మాణలు చేపట్టాలి...

**- జి.ఎం కు వినతిపత్రం ఇచ్చిన రజాక్...**

**రుద్రంపూర్, ఆగస్టు 5 - ప్రభాతవార్త:**

సత్తుపల్లిలో ఉద్యోగుల నివసిస్తున్న పి.వి.ఎన్ సెంటర్ కాలనీలో ఉన్న ఎం.డి బ్లాక్ కోటర్స్, ఎం.సి బ్లాక్ కోటర్స్‌కు ఉద్యోగుల వెహికల్స్ పార్కింగ్ చేసుకోవడానికి అనుకూలంగా షెడ్ నిర్మాణాలు చేపట్టాలని ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆధ్వర్యంలో జనరల్ మేనేజర్ శాలెం రాజుకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ... అదేవిధంగా కాలనీలో ఇతర మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని కోరారు. జే.వి.ఆర్ ఓసీపీలో దుర్గాదేవి అమ్మవారి ఆలయంకు దగ్గరలో ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి మొక్కులు చెల్లించే విధంగా షెడ్ నిర్మాణం చేపట్టాలని ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహల్లాద్‌ను కోరడం జరిగిందని తెలియజేశారు. ఈ విషయాలపై జనరల్ మేనేజర్ శాలెంరాజు సానుకూలంగా స్పందించి సంబంధిత



అధికారులకు ఆదేశాలు పంపిస్తారని హామీ ఇచ్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తీగల క్రాంతికుమార్, పోశం శ్రీనివాస్, అశ్వక్, మల్లారపు కొమరయ్య, సీతారామరాజు, రామారావు ( ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ ఓసి ), బాలాజీ ( ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసీ ), పోగుల నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ సి.హెచ్.పి ), కోటి, రమేష్, నవీన్, రామకృష్ణ, అఫ్రోజ్, రత్నాకర్ , పొట్టి కిరణ్, దావూద్, మోహన్, గుమ్మడి వెంకటేశ్వర్లు, సందీప్, రాజశేఖర్, ఈశ్వర్, హరికుమార్, షట్రక్ బాబు, రాజేందర్, ఇక్బాల్, శ్రీను, మురళి, తిరుపతి ఇతర ముఖ్య నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# సింగరేణి ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయం

**రుద్రంపూర్, ఆగస్టు 5 - ప్రభాతవార్త:**



కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్‌లో ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం ఐఎన్టియుసి నాయకుల అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడమైనది, ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ పాల్గొని వారు మాట్లాడుతూ... సింగరేణి ఉద్యోగుల దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న పలు అంశాలపై గోదావరిఖనిలో జరిగిన కోర్ కమిటీ సమావేశంలో తీర్మానించిన అంశాలను కొత్తగూడెం ఏరియా నాయకులకు తెలియజేస్తూ అందులో ముఖ్యంగా కారుణ్య నియమకాల్లో అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులకు కొన్ని నెలలుగా అన్ఫిట్ చేయకుండా డ్యూటీ లేక కుటుంబాన్ని పోషించలేక చాలా ఇబ్బందులు ఎదుర్కొన్న ఉద్యోగులకు మరోసారి బోర్డులో అవకాశం కల్పించాలన్నారు. సొంత ఇంటికల, పెర్క్స్‌పై ఆదాయపన్ను రాయితీ, సూటబుల్ జాబ్ ఇతర పలు సమస్యలపై చర్చించారని తెలియజేశారు. సింగరేణి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు ఐఎన్టీయూసీ యూనియన్ పోరాటం చేస్తుందని తెలియజేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు ఈనెల ఏడో తారీఖున మైన్స్, ఓపెన్ కాస్ట్ మరియు డిపార్ట్మెంట్లలో ఐఎన్టీయూసీ నాయకులు, కార్యకర్తలు,ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలపాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు డిప్యూటీ జనరల్ సెక్రెటరీ రాజేశ్వరరావు, సెంట్రల్, బ్రాంచ్ నాయకులు జీదుల రాజేశ్వరావు, మేంగాని అశోక్, మల్లారపు కొమరయ్య , సీతారామరాజు, ట్రెజరర్ భీముడు,ఫిట్ కార్యదర్శులు చిలక రాజయ్య గోపి కుమార్ స్వామి,ఎండి సత్తార్ పాష, కే నట్రాజ్, మోహన్ రెడ్డి, డి శంకర్ బాబు సిహెచ్ సాగర్, మల్లికార్జున్, వివిధ కమిటీ నాయకులు,ముఖ్య నాయకులు,కార్యకర్తలు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖను అభినందించిన కలెక్టర్

**కొత్తగూడెం, ఆగస్టు 5 - ప్రభాతవార్త:**

/ఇల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్, ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఐడీవోసీ కాన్ఫరెన్స్ హాల్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా, బ్లాక్ స్థాయిలో కీలకమైన ఆరోగ్య సూచికలతో అత్యుత్తమ పనితీరు కనపర్చినందుకు జిల్లా కలెక్టర్ ఆరోగ్యశాఖను అభినందించారు. జిల్లాస్థాయిలో గుర్తించదగిన విజయాలను... 12 వారాల్లోపు గర్భిణీల ప్రారంభ నమోదు, 9-11 నెలల వయస్సు ఉన్నపిల్లలకు పూర్తి రోగ నిరోధకత, బ్లాక్ స్థాయిలో వంద శాతం పనితీరు నమోదు చేయబడింది. ఏఎన్‌సీ రిజిస్ట్రేషన్, రక్తపోటు, మధుమేహం యొక్క స్క్రీనింగ్, చికిత్స,ఈ విజయాలకు గుర్తింపుగా, జిల్లా వైద్య ఆరోగ్య అదికారి శాఖ తరపున




డీఎంహెచ్‌వో డాక్టర్ జయలక్ష్మి అవార్డును అందుకున్నారు. అదే విధంగా డాక్టర్ మనీష్‌రెడ్డి, డాక్టర్ కల్యాణ్, డాక్టర్ నిషాత్, డాక్టర్ సంఘమిత్ర, డాక్టర్ మధులికతో పాటు అధనంగా 11 మంది ఎంపీహెచ్ఏలు, 11 మంది ఆశాలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. భద్రాద్రి కొత్తగూడెం వైద్య, ఆరోగ్య శాఖ జిల్లాలో ఆరోగ్య ఫలితాలను మెరుగుపర్చడంలో వారి నిబద్దత, ప్రశంసనీయమైన ప్రయత్నాలకు డీఎంహెచ్‌వో, వైద్యాధికారులు అన్ని ఫ్రంట్‌లైన్ ఆరోగ్య కార్యకర్తలకు అభినందనలు తెలిపారు.

# త్రిపుల్ ఐటీలో సీటు సాధించిన అంజలి

**- అభినందించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 5 - ప్రభాతవార్త:**

పీఎంశ్రీ బాబుక్యాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో 537 మార్కులతో ఉత్తీర్ణత పొందిన వట్టికొండ వేదశ్రీ నాగ అంజలీ ట్రిపుల్ ఐటి బాసర సాంకేతిక కళాశాలలో సీటు సాధించడం పట్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రత్యేకంగా అభినందించారు. అంజలీ తండ్రి వట్టికొండ మురళీ ఆటో డ్రైవర్‌గా, తల్లి కవిత ఐకెపి గ్రామ దీపికగా పనిచేస్తున్నారు. అనంతరం విద్యార్థిని అంజలికి బొకే శాలువతో ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంతాల్లో చదువుకుని వెళుతున్న నీ లాంటి విద్యార్థులు పట్టణ ప్రాంతాల విద్యార్థులతో పోటీ పడి చదవాలని అన్నారు. భయభ్రాంతులకు



గురికాకుండా ఒక లక్ష్యం తో ముందుకు సాగాలన్నారు. ప్రత్యేకంగా పీఎం శ్రీ బాబుక్యాంప్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.నీరజను, ఉపాధ్యాయులను అభినందించారు.డీసీఈబీ కార్యదర్శి గా విధుల్లో జాయిన్ అయిన ప్రధానోపాధ్యాయురాలు నీరజ ను ప్రత్యేకంగా అభినందించినారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు షేక్ దస్తగిరి, ఎ.చందర్ రావు, అంజలీ తల్లిదండ్రులు వట్టికొండ మురళీ, కవితలు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి కోనేరు వర్ధంతి

**కొత్తగూడెం అర్బన్, ఆగస్టు 5 - ప్రభాతవార్త:**



కొత్తగూడెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మొట్టమొదటి శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, నటసార్వభౌముడు,నటరత్న "నందమూరి తారక రామారావు"కు అత్యంత సన్నిహితులు,మూడుసార్లు శాసనసభ్యులుగా,మంత్రిగా, పనిచేసి నియోజకవర్గం అభివృద్ధికి పునాదులు వేసిన మాజీ మంత్రి లయన్ కోనేరు నాగేశ్వరరావు తొమ్మిదవ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం కొత్తగూడెం సెవెన్ హిల్స్ ప్రాంతంలో ఉన్న కోనేరు విగ్రహానికి కోనేరు తనయుడు, కోనేరు ట్రస్టు అధినేత, కొత్తగూడెం క్లబ్ కార్యదర్శి లయన్ కోనేరు పూర్ణచందర్‌రావు (పెద్దబాబు) పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.

# ఉద్యమ నేత మాజీ ముఖ్యమంత్రి శిబుసోరెన్ మృతికి నయీమ్ ఖురేషి సంతాపం

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 5 - ప్రభాతవార్త:**

ఆదివాసి ఉద్యమ నేత జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబుసోరెన్ మృతి పట్ల రాష్ట్ర మైనార్టీ నాయకులు ఉర్దూగర్ చైర్మన్ డాక్టర్ నయీమ్ ఖురైషి సంతాపం వ్యక్తం చేశారు. జార్ఖండ్ ప్రత్యేక రాష్ట్ర సాధనలో గిరిజన సమస్యల పరిష్కారంలో మడమ తిప్పని పోరాటం చేసిన యోధుడు



గురూజీ శిబు సోరెన్ అని కొనియాడారు. మాదక ద్రవ్యాల వ్యతిరేక పోరులోనూ శిబు సోరెన్ తనదైన ముద్ర వేశారని పేర్కొన్నారు. చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు శిబు సోరెన్ మొదటి నుంచి మద్దతుగా నిలిచారని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి సైతం చివరి వరకు ఆయన బలమైన వాదన వినిపించారన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు జరుపుకోవాలి...

## - పాల్వంచ సొసైటీ అధ్యక్షులు రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**పాల్వంచ టౌన్, ఆగస్టు 5 – ప్రభాతవార్త:**



ఇందిరమ్మ గృహాలు మంజూరు అయిన లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే ఇండ్ల నిర్మాణాలు జరపాలని పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాథపురంలో ఇందిరమ్మ గృహాలకు మార్కింగ్ ఇచ్చి పనుల ప్రారంభం సందర్భంగా కొత్వాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గృహాలు 400 చదరపు అడుగుల వైశాల్యం పైన 600 చదరపు అడుగుల వైశాల్యం లోపల నిర్మాణం చేసుకోవాలన్నారు నిర్మాణం జరుపుతున్న వారికి బేస్మెంట్ లెవల్ కు 1లక్ష రూపాయలు, రూఫ్ లెవెల్ 1 లక్ష రూపాయలు, స్లాబ్ లెవల్ కు 2 లక్షలు, నిర్మాణం పూర్తి అయిన తరువాత 1 లక్ష రూపాయలు బిల్లు మంజూరు అవుతాయన్నారు. దీనిలో విధిగా మరుగుదొడ్లు నిర్మించాలన్నారు. ఇంటి నిర్మాణానికి 10 ట్రిప్పులు ఇసుకకు కూపన్లు ఉచితంగా ఇస్తారన్నారు. జగన్నాధపురం పంచాయతీకి 29 గృహాలు మంజూరు అయ్యాయని లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ మండల పంచాయతీ అధికారి వై. చెన్నకేశ్వర రావు, హౌసింగ్ ఏఈ సిహెచ్ రమేష్, బాబు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న ఆర్టిఏ నెంబర్ బాదర్ల జోషి కుమార్, మాజీ జడ్పిటిసి మాలోతు నందా నాయక్ కాంగ్రెస్ నాయకులు కొండం పుల్లయ్య, బానోత్ బాలాజీ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాకళారూపాలే ప్రజల్లో చైతన్యం కలిగిస్తాయి

## - ఏముల కొండల్‌రావు

**పాల్వంచ టౌన్, ఆగస్టు 5 – ప్రభాతవార్త:**



ప్రజలు నిత్యం పాడుకునే పాటలు, జానపద కళారూపాలే ప్రజల్లో గొప్ప చైతన్యం కలిగిస్తాయని తెలంగాణ ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి వేముల కొండలరావు అన్నారు. మంగళవారం పాల్వంచ పట్టణంలోని చంద్ర రాజేశ్వరరావు భవన్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి పాటల శిక్షణ శిబిరం నిర్వహించారు. ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు శనిగరపు శ్రీనివాసరావు అధ్యక్షతన, కార్యదర్శి కాటూరి రాము నేతృత్వంలో ప్రారంభమైన శిక్షణ శిబిరానికి 23 మంది కళాకారులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా కొండలరావు మాట్లాడుతూ... దేశంలో ప్రజానాట్య మండలి (ఇప్టా) పేరుతో 1943 సంవత్సరంలో బొంబాయిలో ప్రారంభమై స్వాతంత్రం కోసం జరిగిన అనేక ఉద్యమాలలో వివిధ రాష్ట్రాల్లో కళారూపాలతో ప్రజలను చైతన్య పరచిందని తెలిపారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ప్రజలను జాగృతం చేసిందన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన రైతు మహా ఉద్యమంలో ఇప్టా కళా ప్రదర్శనలతో కార్యక్రమాలు నిర్వహించిందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షకులుగా సీనియర్ కళాకారులు కె. రాందాస్, పాల్వంచ మండల అధ్యక్ష కార్యదర్శులు నిమ్మల రాంబాబు, కేలోత్ కృష్ణ, స్వరూప, కొమరయ్య, లక్ష్మి, రాజేశ్వరి, సంజీవరావు, సత్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జన్ సురక్ష కుటుంబానికి రక్ష

## - సంవత్సరానికి 20 రూపాయిల ప్రీమియంతో 2లక్షల ప్రమాద భీమా

**పాల్వంచ టౌన్, ఆగస్టు 5 – ప్రభాతవార్త:**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకవాగు కాలనీలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కిన్నెరసాని శాఖ ఆధ్వర్యంలో జన్ సురక్ష క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ సత్యనారాయణ మాట్లాడుతూ... పీఎంజేజేబీవై, పీఎంఎస్‌బీవై పథకాలు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అద్భుతమైన పథకాలనీ, కేవలం సంవత్సరానికి 436 రూపాయిలతో జీవిత బీమా, 20 రూపాయిలతో ప్రమాద భీమా పొందవచ్చుని తెలిపారు. అన్ని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలలో ఈ పథకం పొందవచ్చని తెలిపారు. బ్యాంకులు అందించే వివిధ పథకాల గురించి ప్రజల్లో అవగాహన పెంచే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామపంచాయతీలో జన్ సురక్ష సదస్సులు నిర్వహించడం జరుగుతోందనీ, ప్రతి వ్యక్తి బ్యాంక్ లావాదేవీలపై అవగాహన పెంచుకుని ఆర్థికంగా దృఢంగా, సురక్షితంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత దేశంలోని అన్ని ప్రాంతాల్లో తమ శాఖల ద్వారా ప్రతి భారతీయుడికి బ్యాంకింగ్ సేవలు అందిస్తున్నదని, జిల్లాలోని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే విధంగా తమ శాఖలు మరియు వినియోగదారుల సేవా కేంద్రాలు పనిచేస్తున్నాయని తెలిపారు. జిల్లాలోని 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తికి ఇన్సూరెన్స్ చేయించాలన్న లక్ష్యంతో తమ అన్ని శాఖలు పనిచేస్తున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్లు (ఎఫ్.ఐ) రాజబాబు, కిన్నెరసాని శాఖ మేనేజర్ వెంకటరెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామిరెడ్డి, భాను పద్మశ్రీ, సి.యస్.పి. జిల్లా కోఆర్డినేటర్ కిషోర్, సి.యస్.పిలు, సి.ఎఫ్.ఎల్. కౌన్సిలర్లు నవీన్, అంబేద్కర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సౌతిండియా వెప్‌స్కో కరాటే చాంపియన్షిప్‌లో త్రివేణి విద్యార్థుల ప్రతిభ

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 5 – ప్రభాతవార్త:**



సౌతిండియా వెప్‌స్కో కరాటే చాంపియన్షిప్ ఖమ్మంలో జరిగిన పోటీల్లో త్రివేణి స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనపర్చారు. కరాటే పోటీల్లో సందేశ్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో జరిగాయి. స్థానిక విద్యార్థులు బ్రౌన్ బెల్ట్ కరాటే విభాగంలో రాంచరణ్, సిద్దార్థ, మనోజ్ఞ, ఈప్సిత అద్భుత ప్రదర్శన కనపర్చి ప్రథమ బహుమతులు సాధించారు. వీరిని డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సీఆర్‌వో కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్‌సింగ్‌లు అభినందించారు.

# కోనేరు వర్ధంతి సందర్భంగా అన్నదానం, దుస్తులు పంపిణీ

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 5 – ప్రభాతవార్త:**




మాజీ మంత్రి, లయన్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ దివంగత కోనేరు నాగేశ్వరావు 9వ వర్ధంతి సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కొత్తగూడెంలోని శ్రీజ్యోతి అనాథ వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. శ్రీనగర్ కాలనీ పంచాయితీ పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కోనేరు పూర్ణచంద్రరావు, సతీమణి సీనియర్ లయన్ కోనేరు పద్మ పాల్గొని మాట్లాడుతూ... పారిశుధ్య కార్మికులు సేవలు వెలకట్టలేని వారికి ప్రభుత్వంతోపాటు ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్, లయన్స్ క్లబ్ సభ్యులు మొరిశెట్టి మోహన్ రావు, కోనేరు నాగేశ్వరావు, మైనేని మోహన్ రావు, కూర శ్రీధర్, చెరుకు శ్రీనివాస్, శ్రీశైలం జయ కుమార్ పాల్గొన్నారు.




# జల్లారపు సుహాస్‌కు క్రికెట్ కిట్ పంపిణీ...

**పాల్వంచ టౌన్, ఆగస్టు 5 – ప్రభాతవార్త:**



పాల్వంచ మండలం నాగారం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబంలో జన్మించిన జల్లారపు సాయి సుహాస్ అండర్19 క్రికెట్ విభాగంలో జిల్లా స్థాయిలో ఎంపికై తన ప్రతిభను నిరూపించుకున్నాడు. క్రికెట్ కిట్ అవసరాన్ని గుర్తించిన సామాజిక సేవకులు ధర్మసోత్ ఉపేందర్ నాయక్, ఈ విషయాన్ని కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కల్పనా చౌదరి దృష్టికి తీసుకెళ్లారు. ఆపై కల్పనా చౌదరి స్పందించి సుహాస్‌ను ప్రోత్సహించుతూ, స్పోర్ట్స్ షాప్‌కి తీసుకెళ్లి అవసరమైన క్రికెట్ కిట్‌ను కొనుగోలు చేసి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు సమక్షంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంలో గ్రంథాలయ చైర్మన్‌ను సత్కరించి, ఘనంగా సన్మానించి గ్రంథాలయ ఆవరణలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో కొల్లి ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ రూప్లా నాయక్, ధర్మసోత్ ఉపేందర్ నాయక్, మోహన్, మురళి పాల్గొన్నారు.



# అనుబోస్ కళాశాల విద్యార్థినికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు



**పాల్వంచ టౌన్, ఆగస్టు 5 – ప్రభాతవార్త:**

స్థానిక అనుబోస్ కళాశాలలో చదువుకున్న బానోత్ సుష్మితకు కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన రాష్ట్రీయ కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్‌లో మేనేజ్‌మెంట్ ట్రైనీ, రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన టీఎస్ఎన్‌పీడీసీఎల్‌లో సబ్ ఇంజనీర్‌గా ఉద్యోగం వచ్చినందుకు కళాశాల తరపున చైర్మన్ భరత్ కృష్ణ, ప్రిన్సిపాల్ సుబ్బారావు, రవి, వైస్ ప్రిన్సిపాల్ వెంకన్నలు హర్షం వ్యక్తం చేశారు. కళాశాలలో చదివిన సుష్మిత తనకు వచ్చిన ఈ ప్రభుత్వ ఉద్యోగం తెలపడానికి తన తల్లిదండ్రులతో కళాశాలకు విచ్చేసి తన సంతోషాన్ని వెలిబుచ్చారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... ఈ రోజుల్లో ప్రభుత్వ ఉద్యోగం దొరకడం చాలా కష్టం అని, చాలా బాగా చదివి ఉన్న కాంపిటీషన్‌లో నెగ్గుకు రావడం అనేది చాలా కష్టమైన టాస్క్ అని, ఇటువంటి పరిస్థితుల్లో సుష్మిత ప్రభుత్వ ఉద్యోగం సాధించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

# బోడేపూడి జీవితం తెరిచిన పుస్తకం

## - మధిర ప్రజల గుండెల్లో ఆయనకు చెరిగిపోని ముద్ర

## - తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు



**మధిర ఆగస్టు 5 ప్రభాతవార్త:**

ప్రజలు కార్మికులు కర్షకులు రైతు కూలీలు సమస్యలతో పాటు మధిర ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే బోడేపూడి వెంకటేశ్వర రావు జీవితం తెరిచిన పుస్తకమని ఆయన మధిర ప్రజల గుండెల్లో సుస్థిరమైన స్థానాన్ని పొందారని సిపిఎం అనుబంధ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు పేర్కొన్నారు. స్వర్గీయ బోడేపూడి వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి, మడుపల్లి గోపాలరావు అధ్యక్షతన స్థానిక పివీఆర్ఎస్ ఫంక్షన్ హాల్ నందు భారతదేశ వ్యవసాయ రంగం నేడు ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. సందర్భంగా పోతినేని మాట్లాడుతూ బోడిపూడి వెంకటేశ్వరరావు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసత్వం నుండి మధిర శాసనసభ సభ్యుడిగా నిత్యం రైతాంగ సమస్యలపై అలుపెరుగని ప్రజాప్రతినిధి గా పనిచేశారన్నారు. సాగర్ జలాల సాధన కోసం కాల్వకట్టలపై తిరిగిన చరిత్ర ఆయనకే సొంతమని, ప్రజలకు మంచినీటి అందించడంలో రాజకీయాలకి అతీతంగా ఇల్లు ఇళ్ల స్థలాలు ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో నిస్వార్థంగా పనిచేసిన మచ్చలేని నేత బోడెపూడి అన్నారు. ప్రస్తుతం దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగం నుండి రైతుని క్రమంగా దూరం చేసే విధానాలను అమలు చేస్తున్నాయన్నారు. క్రమంగా రైతాంగాన్ని సంక్షోభంలోకి నెట్టే క్రమ అమలవుతున్నదని, నూతన ఆర్థిక విధానాలు అమలు వల్ల దేశంలో రెండు లక్షల 50 వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. వ్యవస్నాయ లో వచ్చే నష్టంతో ఆర్థిక పరిస్థితులు దిగజారిపోయి వ్యవసాయంతో ఉన్న సంబంధాన్ని తెంచుకోలేక అప్పులు తీర్చలేక రైతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నవిధానాలకు వ్యతిరేకంగా రైతాంగం పేదలు ఐక్యంగా ఉద్యమాలు నిర్వహించడం ద్వారానే భారత దేశ రైతులు వ్యవసాయ రంగాన్ని కాపాడుకోగలమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శీలం నరసింహారావు మందా సైదులు చింతలచెరువు కోటేశ్వరరావు పాపినేని రామ నరసయ్య పడకంటి మురళి మద్దాల ప్రభాకర్ తేలప్రోలు రాధాకృష్ణ లతో పాటు రైతులు పాల్గొన్నారు.

# దళితులకు 3 ఎకరాలు పంపిణీలో లబ్ధిదారులకు అన్యాయం...

## - నష్టపోయిన దళితులకు న్యాయం చేయాలి

## - దీక్షలో కూర్చున్న దళితులకు సంఘీభావం తెలిపిన పలువురు నేతలు...

## - వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బందుల..




**చింతకాని ప్రభాతవార్త ఆగస్టు 5 :**

దళితులకు మూడు ఎకరాల పంపిణీ చేసిన విషయంలో నిజమైన అర్హులకు అన్యాయం జరిగిందని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బందుల వెంకయ్య తెలిపారు. మంగళవారం మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన దీక్ష కార్యక్రమానికి సంఘీభావం తెలిపి వారు మాట్లాడుతూ దళితులకు మూడెకరాల భూమి పంపిణీ లో అసలైన లబ్ధిదారులకు అన్యాయం జరిగిందని ఫైరవి కారులు కొంతమంది గ్రామ పెద్దల సహకారంతో గ్రామంలోని 60 మంది నిరుపేద కుటుంబాలకు రావలసిన భూమిని కొద్ది మంది పేరుతో అక్రమంగా రెవిన్యూ రికార్డులు చేయించుకున్నారు అట్టి భూమి సమిష్టిగా సేద్యం చేసుకోవడం కోసం ఒప్పందంతో ప్రభుత్వం చింతకాని గ్రామ దళితులకు 24 ఎకరాలు భూమి పంపిణీ చేసిందని అట్టి భూమిని దళితుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని కొద్ది మంది అనుభవిస్తున్నారని న్యాయంగా మొత్తం దళిత కుటుంబాలకు ఆ భూమి పంపిణీ జరగాలని అందుకోసం ఈరోజు మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించినారు ఈ ధర్నాని సంఘీభావంగా అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రేపాకుల శివలింగం సందర్శించి వారి సమస్యలను పరిశీలించి వారి న్యాయమైన పోరాటానికి సంఘీభావం ప్రకటించినారు అనంతరం మండల తాసిల్దార్ కు సమస్య మీద కలిసినారు ఈ ధర్నా చేస్తున్న దళితుల దగ్గరకు వచ్చి మీ సమస్యని ఉన్నత అధికారులకు విన్నవించామని వారి నుంచి వచ్చిన ఆదేశాల ప్రకారం మీ భూమి పంపిణీ జరుగుతుందని అంతవరకు ఇరువర్గాలు శాంతి భద్రతల సమస్య సృష్టించద్దని ఆ భూమి వారి పైకి ఇరువర్గాలు వెళ్లవద్దని చెప్పినారు దళితులు మాకు భూమి వచ్చేంతవరకు నిరాహార దీక్ష చేస్తామని తమ దీక్షను కొనసాగిస్తమన్నారు.

# నానో(ద్రవ)యూరియా వాడకంపై రైతులకు క్షేత్ర ప్రదర్శన

## - మండల వ్యవసాయ అధికారి



**బోనకల్, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని చిన్నబీరవల్లి గ్రామంలో నానో యూరియా వాడకంపై రైతులకు క్షేత్ర ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. సాధారణ యూరియా లో నత్రయని వినియోగ సామర్థం 30 నుంచి 40 కాగా నానో యూరియా పిచికారి చేయడం వలన 80 నుంచి 85 వరకు నత్రజని వినియోగ సామర్థం ఉంటుందని తెలిపారు. నానో యూరియా మరియు నానో డిఏపి కొన్ని రకాల పురుగుమందులతో కలిపి కూడా పిచికారి చేసుకోవచ్చు. ఈ విధంగా చేయడం వల్ల రైతులకు ఖర్చు కూడా ఆదాఅవుతుందని పేర్కొన్నారు. ఇది మొక్కల నత్రజని అవసరాన్ని సమర్ధవంతంగా తీరుస్తూ, ఆకులలో కిరణజన్య సంయోగక్రియను పెంచుతుంది, వేర్లలో కణజాలమును వృద్ధి చెందిస్తుంది, ఉపయోగకరమైన పిలకలను మరియు శాఖలను పెంచుతుంది. ఇది పంట ఉత్పత్తుల పోషక విలువలను పెంచుతుంది. పంట ఉత్పాదకతను పెంచి, పంట సాగు ఖర్చు తగ్గించడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచుతుంది. రైతులు 500 మి. లీ నానో యూరియా బాటిల్ ను సులభంగా ఉపయోగించవచ్చు మరియు నిల్వ చేయవచ్చు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి షేక్ హుస్సేన్ సాహెబ్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ముష్టికుంట గ్రామంలో నిర్వహించిన వ్యవసాయ కార్మిక సంఘం మహాసభ.. విజయవంతం..



**బోనకల్, ప్రభాతవార్త:**

మండలం ముష్టికుంట గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం మహాసభ బొడ్డుపల్లి వెంకట రావమ్మ అధ్యక్షతన మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ మహాసభకు బోనకల్ మండల వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బంధం శ్రీనివాసరావు హాజరై ప్రసంగించారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా బోళ్ళ వెంకట నరసమ్మ, దూబ భద్రాచలం లను మరియు ఏడుగురు కమిటీ సభ్యులను బొడ్డుపల్లి వెంకట రావమ్మ, షేక్ మీరాభి, చందు రేణుక, కొమ్మినేని సీతారాములు, కొమ్మినేని విజయ, కొమ్మినేని పురుషోత్తం, దొప్ప వీరబాబులను ఎన్నుకున్నారు.




# బోడపూడి వెంకటేశ్వరరావు పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు

**బోనకల్, ప్రభాతవార్త :**



అమరజీవి మధిర మాజీ ఎమ్మెల్యే సిపిఎం శాసనసభ పక్ష నాయకులు బోడెపూడి వెంకటేశ్వరరావు పోరాట స్ఫూర్తితో రైతాంగ ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు మండల కార్యదర్శి కిలారు సురేష్ కోరారు. స్థానిక వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల భవనంలో బడేపూడి వెంకటేశ్వరరావు 28వ వర్ధంతి వేడుకలను సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బోడేపూడి వెంకటేశ్వరరావు చిత్రపటానికి దొండపాటి నాగేశ్వరరావు, కిలారి సురేష్, మచ్చ గురవయ్య తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోడెపుడి వెంకటేశ్వరరావు రైతాంగ పోరాటాలకు స్ఫూర్తి అన్నారు. బోడెపూడి వెంకటేశ్వరరావు మధిర ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాతనే అభివృద్ధి ప్రారంభమైందన్నారు. సిపిఎం అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా ఉన్నంతకాలం మధిర నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తూ వచ్చిందన్నారు. సాగర్ నీటి సమస్య అంటే ఏమిటో రైతులకు తెలియకుండా బోడేపూడి వెంకటేశ్వరరావు కాలువల వెంట తిరుగుతూ సాగర నీటిని అందించారన్నారు. నేటి రైతాంగ పోరాటాలు సాగుతున్నాయి అంటే ఆయన స్ఫూర్తితోటే అన్నారు. రైతాంగ సమస్యలపై నిత్యం పోరాటాలు నిర్వహించి అండగా ఉన్నారన్నారు. ఎమ్మెల్యే అంటే ఎలా ఉండాలో బోడేపూడి వెంకటేశ్వరరావు ఆచరణలో చేసి చూపించారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బంధం శ్రీనివాసరావు, నాయకులు బంక శ్రీను, ఉప్పర శ్రీను, దొప్ప సంజీవులు, యేసుపోగు బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలు తనిఖీ

**చింతకాని ప్రభాతవార్త ఆగస్టు 5:**

మండలంలోని చింతకాని, కొదుమూరు, నాగులవంచ గ్రామాల్లోని ఫెర్టిలైజర్ షాపులను ఏడిఏ మధిర శ్రీ విజయ చంద్ర మంగళవారం తనిఖీ చేశారు ఈ సందర్భంలో ఎరువుల స్టాక్ రిజిస్టర్, ఫార్మర్ సేల్ రిజిస్టర్ ,బిల్ బుక్, ఇన్వాయిస్ లను పరిశీలించడం జరిగింది. స్టాక్ బోర్డ్ తప్పనిసరిగా ప్రతిరోజు అప్డేట్ చేయాలని ,రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలియజేయడం జరిగింది. రైతులకు ఎరువులు అందుబాటులో ఉన్నాయని మనకు జిల్లా నుంచి ఎప్పటికప్పుడు మండల కోటను కేటాయిస్తున్నారని రైతులు ఎవరు ఆందోళన చెందావద్దని చెప్పారు. అలాగే ప్రవేట్ ఎరువుల డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టించవద్దని అలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. అలానే ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అమ్మాలని అధిక ధరలకు అమ్మితే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయధికారి ఎస్ మానస తదితరులు పాల్గొన్నారు.



# తిరుమలయపాలెం మండలం అభివృద్ధికి 77 కోట్ల 50 లక్షలకు పైగా నిధులు మంజూరు...

- 46 కోట్లతో తిరుమలాయపాలెం మండలంలో ఐటిఐ కళాశాల ఏర్పాటు..
- మండలంలో ఉన్న ఆసుపత్రి 50 పడకలకు అప్ గ్రేడ్...
- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**తిరుమలాయపాలెం, ఆగస్టు 05(ప్రభాతవార్త) :**

తిరుమలాయపాలెం మండలం అభివృద్ధికి 77 కోట్ల 50 లక్షల పైగా నిధులు మంజూరు చేయడం జరిగిందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి మంగళవారం మండలంలో పర్యటించి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్., కల్యాణ లక్ష్మీ చెక్కులను, నూతన రేషన్ కార్డులను అందజేసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, వారం రోజుల తర్వాత మొన్న రాత్రి కురిసిన వర్షం రైతాంగానికి మేలు చేస్తుందని అన్నారు. పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ అభివృద్ధి పనులు సమాంతరంగా చేపట్టామని అన్నారు. తిరుమలాయపాలెం మామిళ్ళకుంట నుండి ఎదుల్లచెరువు వరకు ఒక కోటి 10 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణానికి, తిరుమలాయపాలెం నుండి పిండిప్రోలు వయా డొంక వరకు 2 కోట్ల 20 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి, విద్యార్థులకు తరగతులు కూడా ప్రారంభిస్తామనిఅన్నారు. మండలంలో 30 పడకల ఆసుపత్రి 26 కోట్లతో 50 పడకలకు అప్ గ్రేడ్ చేస్తున్నామని అన్నారు. తిరుమలాయపాలెం నుంచి ముల్కలపల్లి బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు కోటి 50 లక్షలు, అంతర్గత సిసి రోడ్లకు 92 లక్షలతో పూర్తి చేసి మరో 50 లక్షలు మంజూరు చేశామని అన్నారు. మండల హెడ్ క్వార్టర్ కు 77 కోట్ల 50 లక్షల అభివృద్ధి నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, మంత్రి చేతుల మీదుగా 3 కోట్ల పైచిలుకు వ్యయంతో 2 బీటీ రోడ్ల నిర్మాణ పనులు శంకుస్థాపన చేశామని, ఈ పనులు సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని, మంత్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు చేతుల మీదుగా 20 వేల పైగా రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. రేషన్ కార్డు ద్వారా పేద కుటుంబాలకు నాణ్యమైన సన్న బియ్యంతో పాటు 10 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ పథకం లబ్ధి సైతం చేకూరుతుందని, రేషన్ కార్డు జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఇఇ పవార్, మిషన్ భగీరథ ఇఇ వాణిశ్రీ, తిరుమలాయపాలెం మండల ఎంపిడివో సిలార్ సాహెబ్, తహసీల్దార్ విల్సన్, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, ఆత్మ కమిటీ చైర్మన్ శివ రామకృష్ణ, డిసిసిబి డైరెక్టర్ బుర్ర రాజశేఖర్ రెడ్డి, మాజి ఎంపిపి అశోక్, మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రెండో రోజు ఫుడ్ పాయిజన్ గురై ఆస్పత్రిలో చేరిన గిరిజన బాలికలు..

- హాస్పటల్లో విద్యార్థులను పరిశీలించిన డాక్టర్ మట్ట...
- హాస్టల్ వార్డెన్‌ని సస్పెండ్ చేసిన డిడి...





**సత్తుపల్లి( కల్లూరు) ఆగస్టు 5 ప్రభాతవార్త :**

నియోజకవర్గ పరిధిలోని కల్లూరు ఎన్ఎస్పి కెనాల్ ఆవరణలో ఉన్న గిరిజన బాలికల ఆశ్రమ వసతి గృహంలో నిల్వ ఉన్న ఉడికి ఉడకని ఆహార పదార్థాలు 37 మంది పైగా విద్యార్థులు తిన్న ఆహారం ఫుడ్ పాయిజన్ అవటంతో కడుపునొప్పి వాంతులు విరోచనాలు తో హాస్పిటల్ లో సోమవారం చేరి చికిత్స పొందిన విషయం విధితమే. మరలా రెండో రోజు మంగళవారం మరో అయిదుగురు విద్యార్థినిలు కడుపునొప్పి వాంతులతో ఇబ్బంది పడుతూ హాస్పటల్లో చేరి చికిత్స పొందడం జరిగింది. ఈ గిరిజన బాలికల ఆశ్రమ వసతి గృహంలో మూడు నుంచి తొమ్మిదవ పదో తరగతి వరకు 91 మంది చేరి విద్య అభ్యసిస్తుండగా ఇందులో దాదాపు 40 మందికి పైగా ఈ ఫుడ్ పాయిజన్ అయిన ఆహారం తిని విద్యార్థులు హాస్పటల్కు పాలై జిల్లా వ్యాప్తంగా ఈ విషయం సంచలనం కలిగించగా విద్యార్థుల తల్లిదండ్రులు సైతం తీవ్ర ఆందోళనలకు గురై నారు. హాస్టల్ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగాపెద్ద ఎత్తున విద్యార్థినులు ఫుడ్ పాయిజన్ అయి వాంతులు విరోచనాలకు గురైన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద పలువురు ప్రజా ప్రతినిధులు అధికార పార్టీ నాయకులు చికిత్స పొందుతున్న ప్రభుత్వ ఆస్పటల్ వద్దకు వెళ్లి విద్యార్థుల్ని పరామర్శించి వారికి ఆరోగ్యంగా కోల్కొనేంతవరకు ఉండి ధైర్యం చెప్పారు. రెండోరోజు మంగళవారం మరో అయిదుగురుకి ఇదే పరిస్థితి రావడంతో హాస్పటల్లో చేరే చికిత్స పొందుతున్నవిషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా చౌదరి, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పసుమర్తి చందర్రావు లు హటాహోటీనా హాస్పటల్ కెళ్ళి విద్యార్థులని పరామర్శించి డాక్టర్ దయానందు స్వయంగా విద్యార్థులకు పరీక్షలు చేశారు. అనంతరం విద్యార్థులకు ధైర్యం చెప్పి విద్యార్థులతో కలిసి భోజనం చేసి విద్యార్థులకు డాక్టర్ మట్టా దయానంద ధైర్యాన్ని చెప్పారు

## - హాస్టల్ వార్డెన్ సస్పెన్షన్..

కల్లూరు గిరిజన బాలికల ఆశ్రమ వసతి గృహంలో ఫుడ్ పాయిజన్ కి గురై విద్యార్థులు హాస్పటల్లో చేరిన సంఘటనకు హాస్టల్ వార్డెన్ విజయనిర్మల బాధ్యులను చేస్తూ ఖమ్మం గిరిజన సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ నారా విజయలక్ష్మి సస్పెండ్ చేస్తున్నట్లు మంగళవారం ప్రభాతవార్త చెప్పారు. ప్రస్తుతం విద్యార్థులంతా ఆరోగ్యంగా కోలు కొన్నారని డిడి చెప్పారు.

# ఆస్పిరేషన్ జిల్లా నుండి ఇన్స్పిరేషన్ జిల్లాగా మారాలి...

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





**కొత్తగూడెం, ఆగస్టు 5 – ప్రభాతవార్త:**

జిల్లా ఆస్పిరేషన్ జిల్లాగా కాకుండా దేశానికే ఆదర్శంగా నిలిచే ఇన్స్పిరేషన్ జిల్లాగా రూపాంతరం చెందాలనే లక్ష్యంతో ప్రతి శాఖ సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ బాటిల్ సూచించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన సంపూర్ణత అభియాన్ సమ్మాన్ సమారోహ్ జిల్లా స్థాయి అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా ప్లానింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా ప్రణాళిక అధికారి (సిపిఓ) సంజీవరావు అధ్యక్షత వహించగా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన తో కలిసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సిపిఓ సంజీవరావు మాట్లాడుతూ... ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధి లో భాగంగా జిల్లాలో వివిధ శాఖలు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు విశేష కృషి చేస్తున్న కలెక్టర్ ను అధికారులు సన్మానించారు అనంతరం, కలెక్టర్ మాట్లాడుతూ... ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్‌గా గుర్తింపు పొందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానంలో నిలవడం గర్వకారణమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మరియు నీతి అయోగ్ సంయుక్తంగా వెనుకబడిన జిల్లాల అభివృద్ధి చేయడమే లక్ష్యంగా చేపట్టిన ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ ద్వారా జిల్లాలో అనేక రంగాల్లో విస్తృతంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయని, ప్రతి ఉద్యోగి సమర్థంగా పనిచేయడంతోనే జిల్లా ఈ స్థాయికి చేరుకుందని కలెక్టర్ తెలిపారు. సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా అన్ని విభాగాల సమన్వయంతో కార్యాచరణ చేపడుతున్నామని, దీని ద్వారా జిల్లా దేశవ్యాప్తంగా ఆదర్శ జిల్లాగా నిలవనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంకుడు గుంతలు తవ్వాలి అనే పిలుపుతో జిల్లాలో చేపట్టిన సామూహిక కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల నుండి ప్రారంభమై జిల్లావ్యాప్తంగా విస్తరించి, దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా పిల్లలలో పోషకాహార లోపం, ఎనీమియా వంటి సమస్యలను ఎదుర్కొనేందుకు వివిధ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మునగాకు వంటివి ఆహారంలో చేర్చడం ద్వారా ఎనీమియా రాకుండా నియంత్రించవచ్చని వివరించారు. వైద్య, మహిళా శిశు సంక్షేమ శాఖల సమన్వయంతో జిల్లాలో అవసరమైన శిక్షణా తరగతులు నిర్వహించి ఆహారపు అలవాట్లను మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి స్మార్ట్ అంగన్వాడీలు, డిజిటల్ తరగతులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ వంటివి ఉపయోగపడుతున్నాయని, సిడిపిఓ, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్ల సమన్వయంతో అంగన్వాడీ కేంద్రాలను అభివృద్ధి పరచడానికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. రేగళ్ల అంగన్వాడీ కేంద్రంలో గతంలో చీకటి, ఉక్కపోత వల్ల పిల్లలు రావడం తగ్గిపోయిందని, ఇప్పుడు విద్యుత్, ఫ్యాన్ వంటివి ఏర్పాటు చేయడం వల్ల పిల్లల హాజరు పెరిగిందని వివరించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి అంగన్వాడీ కేంద్రం. ప్రతి పాఠశాలలో విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు ఉన్నటువంటి సమస్యలు. వాటి పరిష్కారాలను నివేదికల సమర్పించడం ద్వారా ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని అన్నారు. దీని ద్వారా విద్యారంగంలో అత్యుత్తమ ఫలితాలను సాధించవచ్చు అని కలెక్టర్ తెలిపారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతి శాఖలో ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బందితో సమన్వయంగా ముందుకు సాగాలని, ప్రతి కార్యక్రమాన్ని లక్ష్యప్రాతిపదికన అమలు చేయాలని సూచించారు. భవిష్యత్తులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పేరు దేశవ్యాప్తంగా ఆదర్శ అభివృద్ధి జిల్లాగా వినిపించేలా ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లాలో ఆకాంక్షిత అభివృద్ధి లక్ష్యాల్లో విశేష కృషి చేసిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లేనినా, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి ( రిటైర్డ్), ఉద్యోగులకు, సిబ్బంది 133 మందికి మెడల్స్, ప్రశంసాపత్రాలు, మెమెంటోలు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ చేతుల మీదుగా ప్రదానం చేశారు. వారి సేవలను గుర్తించి మెచ్చుకోవడం ద్వారా మరింత ఉత్సాహంతో సేవలందించేందుకు ప్రతి ఉద్యోగి ముందుకు రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్య, వైద్య, మహిళా శిశు సంక్షేమ, ప్రణాళిక శాఖ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**- బికెఎంయు ఆధ్వర్యంలో తహసీల్దారు వినతి**



**రఘునాథపాలెం ఆగస్టు 5 ప్రభాతవార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ,తక్షణమే హామీలను అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు) జిల్లా అధ్యక్షులు తాటి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ బికెఎంయు ఆధ్వర్యంలో తహసీల్దార్ శ్వేతకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమి లేని వ్యవసాయ కార్మికులందరికీ ఆత్మయ భరోసా పథకం క్రింద ఏడాదికి రూ. 12వేలు ఇవ్వాలని కోరారు. ఉపాధి హామీ పథకంలో పనిచేసే వారే అర్హులనే ప్రభుత్వ నిబంధనను ఉపసంహరించుకోవాలన్నారు. వ్యవసాయ కార్మికులకు 50 సంవత్సరాలకు వృద్ధాప్య పింఛన్ ఆరువేలు ఇవ్వాలని కోరారు. ప్రస్తుత పింఛన్ లబ్దిదారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రెండు వేల నుంచి నాలుగు వేల రూపాయలు, దివ్యాంగులకు ఆరువేల రూపాయలు ఇవ్వాలన్నారు. వీటిని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పెంచిన మొత్తాన్ని అందించాలని తాటి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్లు ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులతో సహా అర్హులందరికీ ఒకే విడతలో ఇవ్వాలని, ఇంటి స్థలం లేని వారికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాదమైన, సహజంగా మరణించిన వ్యవసాయ కార్మిక కుటుంబానికి ఐదు లక్షలు చెల్లించేవిధంగా బీమా పథకాన్ని ప్రభుత్వం అమలు చేయాలన్నారు. కూలీ భరోసా క్రింద ఏడాదికి రూ. 40 వేలు ఇవ్వాలన్నారు. పోడు సాగుదారులపై ఫారెస్ట్, పోలీసుల వేధింపులు నిలిపివేసి, పోడు సాగుదారులందరికీ అటవీ హక్కుల చట్టం ద్వారా హక్కులు కల్పించాలన్నారు. చౌక దుకాణాల ద్వారా నెలకు సరిపడ నిత్యావసర వస్తువులను పంపిణీ చేయాలన్నారు. ప్రభుత్వ భూమిని గుర్తించి భూమి లేని కుటుంబాలకు పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బికెఎంయు రఘునాథపాలెం మండల ప్రధాన కార్యదర్శి బోడా చీనా, భూక్యా జామ్లా, దరావత్ మంగ, దరావత్ లాలు, దరావత్ చిన్న, జర్పుల బీమా, దరావత్ వాలీ, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.




# కోయచలక క్రాస్ రోడ్ వద్ద.. ఆరు నెలలుగా వెలగని సెంట్రల్ లైటింగ్

**- ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు**

**- మాన్ పవర్ టెక్నీషియన్ లేదంటున్న కార్యదర్శి**





**రఘునాథపాలెం ఆగస్టు 05 ప్రభాతవార్త:**

రఘునాథపాలెం మండలంలోని కోయచిలక క్రాస్ రోడ్ వద్ద గత ఆరు నెలలుగా సెంట్రల్ లైటింగ్ వెలగడం లేదని దీనివలన ప్రయాణికులు అవస్థలు పడుతున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా ఈ ప్రాంతం నుంచి కోయచలక, రేగులచలక, కోటపాడు, చిమ్మపూడి, పాపటపల్లి, జీకేబంజర, గరిడేపల్లితో పాటు అనేక గ్రామాలకు ప్రయాణించే మహిళలు, మహిళా నిరుద్యోగులు, బంగారపు షోరూమ్ లలో, వస్త్ర దుకాణాలలో, హాస్పిటల్ లో డ్యూటీలు ఇతర అనేక పనులకు వెళ్లే వారు అనేకవసర పడుతున్నారు. వీరితోపాటు కాలేజీ విద్యార్థులు సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటల వరకు ఇల్లందుకు వెళ్లే బస్సు ఎక్కి దిగుతుంటారు.

**- సర్కిల్లో లైట్ లేక అంధకారం**

గత ఆరు నెలలుగా కోయ చలక క్రాస్ రోడ్డు వద్ద సెంట్రల్ లైటింగ్ లేక ఆ ప్రాంతం నుంచి ప్రయాణం చేసే మహిళలు చిన్నపిల్లలు వృద్ధాప్యలు సైతం భయం భయంగా గడప వలసిన పరిస్థితి ఏర్పడింది సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంత్రి నియోజకవర్గం కావడంతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవ తీసుకుని సెంట్రల్ లైటింగ్ కు మరమ్మత్తులు చేపట్టాలని విన్నవించుకుంటున్నారు. ఫిర్యాదు వచ్చిన మాట వాస్తవమే రఘునాథపురం కార్యదర్శి రఘునాథపాలెం మండల కేంద్రం సమీపంలో పోలీస్ స్టేషన్, ఎమ్మార్వో ఆఫీస్, ఎంపీడీవో ఆఫీస్ అనేక ప్రభుత్వ కార్యాలయాలున్నాఅనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం వ్యక్తం చేస్తున్నారులైటింగును పునరుద్ధరించాలని, కోటపాడుకు చెంది నతెలంగాణ ఉద్యమకారుడునాగుల్ మీరాఆవేదనను తెలియజేస్తున్నారు. ఇట్టి విషయమై రఘునాథపాలెం కార్యదర్శిని ప్రభాతవార్త వివరణ కోరగా సెంట్రల్ లైటింగ్ వెలగడం లేదని ఫిర్యాదు వచ్చిన మాట వాస్తవమేనని, సెంట్రల్ లైటింగ్ను రిపేరు చేసే టెక్నీషియన్ తమ వద్ద లేరని తాను సుడా అధికారి దృష్టికి తీసుకెళ్లినట్లు కార్యదర్శి వివరణ ఇచ్చారు. త్వరలోనే సెంట్రల్ లైటింగ్ కు మరమత్తులు చేపట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని ప్రభాతవార్తకు వివరణ ఇచ్చారు.

# ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినుల అస్వస్థతపై మాజీ ఎంపీ నామ ఆరా

**ప్రభాతవార్త ఖమ్మం:**



ఖమ్మం జిల్లా కల్లూరు మండలంలో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో పలువురు బాలికలు సోమవారం ఉదయం అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనపై బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆరా తీశారు. విద్యార్థినులు ప్రస్తుతం కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, వారి ఆరోగ్య పరిస్థితి పై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవసరమైతే మెరుగైన వైద్యం కోసం వారిని జిల్లా కేంద్రానికి తీసుకువెళ్ళి వైద్యం అందించాలన్నారు. గత పదిహేడవ లోక్ సభ సమయంలో తన నిధులు నుండి కేటాయించిన అంబులెన్సు స్థానిక కల్లూరు ప్రభుత్వ హాస్పిటల్లో నే అందుబాటులో ఉందని గుర్తు చేశారు. ఇటువంటి ఘటనలు జరిగిన ప్రతిసారీ ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుంటున్నట్టు చెబుతూనే, సమస్యల మూలాలను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఆశ్రమ పాఠశాలలు గిరిజన పిల్లలకు విద్య అందించే ముఖ్య కేంద్రాల్లో సరైన పర్యవేక్షణ లేకపోవడం ఆందోళన కలిగిస్తుందన్నారు. విద్యార్థుల ఆహార నాణ్యత, పరిసరాల శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవల రాష్ట్రంలో జరుగుతున్న వరుస సంఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలల నిర్వహణపై సమగ్ర సమీక్ష చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థినులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, వారి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పాలని స్థానిక బిఆర్ఎస్ నాయకులతో పాటు అధికారులను కోరారు. ఈ ఘటనపై నిష్పాక్షికంగా విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని నామ పేర్కొన్నారు.

# విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలి

**- విద్యార్థుల వసతి గృహాలను తనిఖీ చేసిన ఐటిడిప ప్రాజెక్టు అధికారి రాహుల్**

**ఖమ్మం విద్యా విభాగం, ఆగస్టు 5 ప్రభాతవార్త:**





గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న పీఎంహెచ్ హాస్టల్ లో చదువుతున్న విద్యార్థులు చదువుతోపాటు భవిష్యత్తులో స్థిరపడటానికి ఒక గోల్ ఏర్పాటు చేసుకొని అనుకున్నది సాధించే వరకు పోరాడుతూనే ఉండాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం ఖమ్మం పట్టణంలోని గిరిజన సంక్షేమ శాఖ పిఎంహెచ్ వసతిగృహాన్ని సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న వసతి సౌకర్యాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టానుసారంగా బయట తిరగకుండా దృష్టి ఎప్పుడూ చదువుపై పెట్టాలని, తీరిక సమయంలో లైబ్రరీలో ఉన్న పుస్తకాలు చదివి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ప్రతి విద్యార్థి మనసులో ఏదో ఒక కోరిక ఉంటుందని జిల్లా కలెక్టర్ గా, డాక్టర్ గా, ఉపాధ్యాయుడిగా ఏదో ఒక రంగంలో స్థిరపడి ప్రజలకు సేవ చేయాలనే దృక్పథం ఉంటుందని అందుకు ఇప్పటినుండే దానికి సంబంధించిన శిక్షణలు తీసుకొని అనుకున్నది సాధించాలని అన్నారు. ఈ వసతి గృహంలో చదువుతున్న విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. విద్యార్థుల కోరిక మేరకు ఉన్నత ఉద్యోగాల కొరకు ప్రేరణ పొందడానికి కోచింగ్ సెంటర్ మరియు లైబ్రరీలో విజ్ఞానాన్ని పెంపొందించే పుస్తకాలు సమకూరుస్తామని అన్నారు. అనంతరం గిరిజన భవనం సందర్శించి ప్రస్తుతం ఉన్న నిధులతో గిరిజన భవనంలో టాయిలెట్, బాత్రూమ్స్, మంచినీటి సౌకర్యం ఏవైనా శుభకార్యాలు చేసుకోవడానికి అనువుగా ఉండేలా సౌకర్యాలు ఏర్పాట్లు చేయాలని అన్నారు. అనంతరం ఖమ్మం పట్టణంలో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలు నెలకొల్పిన మహిళా మార్ట్ సందర్శించి మహిళా మార్ట్ లో అమ్మకాలు జరుపుతున్న వస్తువుల వివరాలు మరియు గ్రూప్ మహిళలకు ఆదాయ మార్గాలు ఏ విధంగా వస్తున్నవి మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఖమ్మం డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని విజయలక్ష్మి, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ నారాయణరెడ్డి, వైరా ఏటీడీవో భారతీదేవి తదితరులు పాల్గొన్నారు.

# చీఫ్ డిప్యూటీ కౌన్సిల్‌గా బిల్లా శ్రీనివాసరావు

**ఖమ్మం లీగల్ ప్రభాతవార్త:**



చీఫ్ లీగల్ ఎయిడ్ న్యాయవాదిగా ఖమ్మం పట్టణంనకు చెందిన న్యాయవాది బిల్లా శ్రీనివాసరావు నియమితులు అయ్యారు. డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ గా కండె వెంకటేశ్వరరావు నియమితులయిరు. వీరి నియమకం పట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వర్లు, వివిద లీగల్ సంఘాలు, బార్ కౌన్సిల్ సభ్యుడు కొల్లి సత్యనారాయణ, సీనియర్ న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

# న్యాయవాదలకు క్రీడా పోటీలు

**ఖమ్మం లీగల్ ప్రభాతవార్త:**



15 ఆగస్టు స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మం బార్ అసోసియేషన్ క్రీడల కార్యదర్శి కే వి వి లక్ష్మీ ఆధ్వర్యంలో క్రీడ పోటీల నిర్వాహిస్తున్నారు. మంగళవారం నాడు జరిగిన వాలిబాల్ పోటిలో మూడు జట్లు పాల్గొన్న గా చార్లస్ వినయ్ జట్టు విన్నర్ గా నిలిచింది. ఇందులో కృష్ణ జట్టు, తాళ్ళ వెంకట నారాయణ జట్టు పాల్గన్నాయి.

## సింగరేణిలో వాస్తవలాభాలు ప్రకటించాలి

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 05 :

గడిచిన ఆర్థిక సంవత్సరం వాస్తవ లాభాలను ప్రకటించి అందులో 35శాతం కార్మికులకు పంచాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటీయూ) బ్రాంచి కార్యదర్శి వి.వెంకటరత్నం డిమాండ్ చేశారు. ఆయన మంగళవారం స్థానిక సిఐటీయూ కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడారు. ఆర్థిక సంవత్సరం ముగిసి 4నెలలైన ఇంతవరకు సింగరేణి యాజమాన్యం లాభాలు ప్రకటించలేదన్నారు. కంప్యూటర్ యుగంలో కూడా జాప్యం చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు.



ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం వాస్తవలాభాలు ప్రకటించి తక్షణమే 35శాతం కార్మికులకు పంచాలన్నారు. ఈ సమావేశంలో మాచారపు లక్ష్మణరావు, విల్సన్‌రాజు, బుచ్చిరెడ్డి, ప్రభాకర్‌రావు, ముత్యాల సుమన్, సాయికృష్ణ, విజయ్‌కుమార్, భిక్షపతి, ముజాఫర్, శ్రీకాంత్, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## తూతూ మంత్రంగా పూడికతీత పనులు

- ఇరిగేషన్ అధికారులు, కాంట్రాక్టర్‌పై చర్యలు చేపట్టాలి
- రేణుకా అక్షరమహిళా మండలి డిమాండ్

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 05 :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో కట్టువాగు పూడికతీత పనులు తూతూ మంత్రంగా చేశారని రేణుకా అక్షర మహిళా మండలి ఆరోపించింది. మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజా కట్టువాగు పూడికతీత పనులపై పూర్తిస్థాయి విచారణ జరపాలంటూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ప్రిన్సిపల్ సెక్రెటరీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదుచేసినట్లు మంగళవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. మండలంలోని వాగులు ఉప్పొంగడం వలన పట్టణ ప్రజలు వరదముంపుకు గురవుతున్నారని, భవిష్యత్తులో వర్షపాతం భారీఎత్తున నమోదయ్యే అవకాశం ఉండడంతో మరిన్ని ప్రాంతాలు మునిగిపోయే అవకాశముందని దీని దృష్ట్యా వాగుల పూడికతీత కోసం వెచ్చించిన నిధులు దుర్వినియోగమైనందున చర్యలు చేపట్టాలని ప్రకటనలో డిమాండ్ చేశారు. అభివృద్ధి కోసం కేటాయించిన నిధులను



జేబులో వేసుకునేందుకు ఎస్టిమేషన్లు అధికంగా వేసి తక్కువ ఖర్చుతో పనులు పూర్తిచేశారని ఆరోపించారు. నిధులు పక్కదారిపట్టిన ఈ పూడికతీత పనులపై అధికారులు విచారణ చేపట్టి కాంట్రాక్టరుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పినపాక నియోజకవర్గంలో మణుగూరు మండలం నియోజకవర్గ కేంద్రంగా ఉన్న తరుణంలో అక్రమదోపిడీ పనుల మణుగూరుపట్టణం అభివృద్ధిలో చిన్నబోతుందని ఇలాంటి అవినీతి కాంట్రాక్టరుపై చర్యలు తీసుకోవాలని ఈవిషయమై రాష్ట్రముఖ్యమంత్రి, జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. డిమాండ్ చేసినవారిలో అత్తరున్నీసాబేగం, బి.సౌజన్య, ఆర్.రేణుక, రమణ, శ్యామల, సుజాత, శైలజ, పార్వతి, వసంతలు ఉన్నారు.

# పరిహారంతో పరిహాసం

- భూములు పోతున్నాయి భుక్తి పోతుంది
- రెండు దశాబ్దాలు గడిచినా రైతుకు అందని పరిహారం
- మరో దోపిడీకి సిద్ధమవుతున్న సింగరేణి

పినపాక నియోజకవర్గం, ప్రభాతవార్త, ఆగస్టు 05 :



సింగరేణి విస్తరణ పేరుతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరు మండల రైతులు వేలాది ఎకరాలు భూసేకరణ పేరిట భూములు కోల్పోతూ భుక్తికి కరువై పోతున్నారు. రైతులకు చెల్లించాల్సిన పరిహారం పేపర్ల మీద తప్ప చేతికి పైసా కూడా అందడంలేదు. తప్పుడు రెవెన్యూ రికార్డులతో వాస్తవ లబ్ధిదారులను పక్కకుపెట్టి కోట్లాదిరూపాయలను ల్యాండ్ ఎక్వైజేషన్ డిపార్టుమెంటు, సింగరేణి, రెవెన్యూ సిబ్బంది కాజేయడంతో పరిహారం అందని రైతులు కోర్టు మెట్లు ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడింది. సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో పీకే-2 భూగర్భగనిని మణుగూరుఓసీగా మార్చే క్రమంలో ఇప్పటికే మణుగూరు రెవెన్యూ, తిర్లాపురం రెవెన్యూ పరిధిలో సుమారు 2వేల ఎకరాల రెండు పంటలు పండే సాగుభూమిని రైతులు కోల్పోయారు. 2007లో ప్రారంభమైన ఈ ప్రక్రియలో కేవలం ఎకరాకు రూ.2.70లక్షల పరిహారంతో రైతులు తమ పట్టాభూములను సింగరేణికి ధారాదత్తం చేశారు. సేత్వార్ రికార్డు పేరిట కొంత, వాస్తవ పట్టాలు ఉండి కూడా అసైన్‌మెంట్ భూముల పేరుతో అధికారులు సృష్టించిన రికార్డుల దందా మూలంగా మరికొంతమంది రైతులు తాము జారీచేసిన భూసేకరణ నోటిఫికేషన్‌ను కూడా పూర్తిగా ఉల్లంఘించి పరిహారం చెల్లించడం మూలంగా కోట్లాది రూపాయల పరిహారపు సొమ్ము ఫలహారంలా బినామీలు, దళారీలు, రెవెన్యూలోని చిన్నా, చితకా వీఆర్‌వో స్థాయి వ్యక్తులు, ఆర్డీవో కార్యాలయంలోని కీలక వ్యక్తులు ర్యైవేస్ ఐపీటీ ఖమ్మం శాఖకు సంబంధించిన ఉన్నతాధికారులు పంచేసుకున్నారు. ఇందులో ర్యైవేస్ ఐపీటీలో కీలక ఉద్యోగిగా పనిచేసిన ఒక వ్యక్తి మణుగూరు రెవెన్యూ కార్యాలయంలో నాటి వీఆర్‌వోగా పనిచేసిన మరో వ్యక్తితో కలిసి సుమారు రూ.1.25కోట్ల పరిహారం కాజేసి రైతులకు కుచ్చుటోపీ పెట్టారు. 2012లో వెలుగులోకి వచ్చిన ఈ కుంభకోణంలో ర్యైవేస్ ఐపీటీ అధికారిని సస్పెండ్ చేయడంతో పాటు ఆస్తుల జప్తుకు అధికారులు ఆదేశాలు జారీచేశారు. ఈ కుంభకోణంలో ఎంత పరిహారం రికవరీ అయ్యింది, ఎంతమందికి న్యాయం జరిగింది అన్న అంశం ఇప్పటివరకు తేలలేదు. 2019 ప్రాంతంలో భూములు కోల్పోయి పరిహారం రాని వందలాది మంది రైతులు మణుగూరుఓసీని ముట్టడించి నిరవధికదీక్షకు శ్రీకారం చుట్టడంతో పాటు



పరిహారం కోసం భిక్షమెత్తుకోవడానికి కూడా వెనుకాడని విధంగా సింగరేణిపై ఒత్తిడి తీసుకువచ్చారు. సుమారు 6నెలల పాటు తమ ఉద్యమాన్ని కొనసాగించిన నేపథ్యంలో సింగరేణి చర్యలకు రెవెన్యూ అధికారుల దురాగతానికి విసిగిపోయిన ఒక రైతు పురుగుమందు తాగి ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నించాడు. అతికష్టంమీద ప్రాణాలు కాపాడిన అధికారులు ఆయన ఆత్మహత్యా ప్రయత్నంతో పరిహారం చెల్లించేందుకు ముందుకు వచ్చారు. ఈ పరిహారపు చెల్లింపు కూడా అర్థాంతరంగా నిలిచిపోయి రైతులకు పూర్తిస్థాయిలో పరిహారం దక్కలేదు. రెండు దశాబ్దాలకు చేరువవుతున్నా మణుగూరుఓసీ నిర్వాసితుల పరిహారపు పంపిణీలో ఇప్పటికీ సుమారు 80ఎకరాలకు పరిహారం కోసం రైతులు రెవెన్యూ, సింగరేణి కార్యాలయాలతో పాటు భద్రాచలం ఆర్డీవో ఆఫీసు చుట్టూకూడా ప్రదక్షిణలు చేస్తున్నారు. వీరిలో కొందరు రైతులు ఈ తీరుకు విసిగిపోయి పూర్తి ఆధారాలతో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా అటు సింగరేణి గానీ, ఇటు రెవెన్యూ అధికారులుగానీ సదరు రిట్ పిటీషన్లకు కనీసం న్యాయస్థానంలో తమ వాదన వినిపించడానికి కూడా ముందుకు రాకపోవడంతో గడిచిన ఆరేండ్లుగా పరిహారం అందని రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో ఇదే ఓసీ విస్తరణ పేరిట మరో 800ఎకరాల భూసేకరణకు సింగరేణి యాజమాన్యం ముందుకు రాగా భూసేకరణ విభాగం అదేపాత పద్దతుల్లో పరిహారపు ప్రక్రియ ప్రారంభించేందుకు ముందుకు రావడంతో మరోసారి నిర్వాసితులుగా మారబోతుననన మణుగూరు రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. గతానికే దిక్కులేదు.. కొత్తగా పరిహారం అందుతుందా అన్న ఆందోళనతో రోజు రోజుకు జరుగుతున్న పరిణామాలను సర్వేలో దొర్లుతున్న తప్పులను నిశితంగా పరిశీలిస్తున్నారు. మరో సారి రైతుల వద్ద నుంచి భూములు తీసుకునేందుకు ప్రయత్నిస్తున్న సింగరేణి సంస్థ గత పరిహారపు బకాయిలపై మాత్రం నోరు మెదపకపోవడం మరో దోపిడీకి శ్రీకారం చుట్టినట్లేనని రైతులు వాపోతున్నారు. సింగరేణి దృష్టిలో మణుగూరు భూసేకరణలో రెవెన్యూ రికార్డుల ప్రకారం తాము సేకరించిన భూమి మొత్తానికి రెవెన్యూశాఖకు డబ్బు చెల్లించామని కాబట్టి గత బాకీలతో తమకు సంబంధం లేదన్న రీతిన తమ భూసేకరణను వేగవంతం చేస్తున్నారు. మణుగూరుఓసీ విస్తరణ జరిగితే మరో 2దశాబ్దాల పాటు స్థానిక సింగరేణి మనుగడకు ఎటువంటి ఇబ్బంది ఉండకపోవచ్చు. సింగరేణి భవిష్యత్తుకోసం భూములను త్యాగం చేస్తున్న రైతుల పరిస్థితిని కూడా సింగరేణి యాజమాన్యం ఆలోచించి పరిహారపు పంపిణీలో వాస్తవ లబ్ధిదారులకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవడంలో కూడా జాగ్రత్తలు తీసుకోవాలని భూనిర్వాసిత రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రభుత్వ ఐటీఐలో స్పాట్ అడ్మిషన్లు

- మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జి.రవి



మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 5 :

మణుగూరు ప్రభుత్వ ఐటీఐలో 2025సంవత్సరంలో ప్రవేశాల కోసం స్పాట్ అడ్మిషన్లు ఆహ్వానిస్తున్నట్లు మణుగూరు ఐటీఐ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జి.రవి తెలిపారు. ఆయన మంగళవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మణుగూరు ప్రభుత్వ ఐటీఐ, ఏటీసీలలో ప్రవేశాల కోసం ఈ నెల 6వ తేదీ నుంచి 28వరకు వాకిన్ అడ్మిషన్లు జరుగుతాయన్నారు. మణుగూరు ప్రభుత్వ ఐటీఐలో ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, డ్రాఫ్ట్‌మెన్ (సివిల్), డీజిల్ మెకానిక్, కంప్యూటర్ ప్రోగ్రామింగ్ అసిస్టెన్స్‌లతో పాటు మణుగూరు ఏటీసీ కేంద్రంలో ఏర్పాటుచేసిన మ్యానిఫాక్చరింగ్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానిఫ్యాక్చరింగ్, ఆర్టీజన్ యూజింగ్ అడ్వాన్స్‌డ్ టూల్స్, బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్, అడ్వాన్స్‌డ్ సీఎన్‌సీ మిషన్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికిల్ కోర్సుల్లో ప్రవేశాలు జరుగుతున్నట్లు తెలిపారు. 10వ తరగతి పూర్తిచేసుకున్నవారు ఈ కోర్సుల్లో ప్రవేశం పొందవచ్చునన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా, పినపాక నియోజకవర్గంలోని యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## న్యాయమైన హక్కుల కోసం గళం విప్పాలి

- ఏబికేఎంఎస్

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 05 :



సింగరేణి కార్మికుల న్యాయమైన హక్కుల కోసం గట్టిగా తమ గళం విప్పాల్సిన తరుణం ఆసన్నమైందని అఖిలభారతీయ కోల్‌మైన్స్ కార్మిక సంఘం మణుగూరు పీకేఓసీ-2లో మంగళవారం గేట్ మీటింగ్ ద్వారా పిలుపునిచ్చింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన భూక్యా కిషన్ ఏబికేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి పి.మాదవనాయక్, కార్పోరేట్ సెక్రెటరీ ఉట్ల గణేష్‌లు మాట్లాడుతూ.. సింగరేణిలో పనిచేస్తున్న వేలాదిమంది కార్మికులపట్ల ప్రభుత్వం, యాజమాన్యం నిర్లక్ష్య దోరణి అవలంభిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎంపీఎఫ్, ఈపీఎఫ్ సమస్యలు నెలలు గడుస్తున్నా పరిష్కారం కనబడడం లేదన్నారు. 136సంస్థల ఆధారంగా పనిచేస్తున్న కార్మికులకు పూర్తిస్థాయిలో న్యాయబద్ధమైనటువంటి హక్కులు కల్పించాలని నేతలు డిమాండ్ చేశారు. వారసత్వ నియామకాలపై ప్రభుత్వం, సింగరేణి అధికారులు అనుసరిస్తున్న విధానాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల న్యాయమైన హక్కుల కోసం అవసరమైతే పోరాటబాట పడతామని, తక్షణమే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోకపోతే ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా నాయకులు సత్యనారాయణ, రంజిత్, నగేష్, అజ్మీరా వెంకటేశ్వర్లు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రవాణాపై దర్యాప్తు

**అశ్వాపురం(ప్రభాతవార్త):** సీతారామ ప్రాజెక్టులో అక్రమంగా మట్టి తోలుతున్న రెండు ట్రాక్టర్ల పై కేసు నమోదు చేశారు.సీతారామ ప్రాజెక్టులో అక్రమంగా మట్టితోలుతున్న రెండు ట్రాక్టర్ల పై ఇరిగేషన్ ఎఈ డి. రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రెండు ట్రాక్టర్ల పై కేసు నమోదు చేసి వాటిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి తెలిపారు.ఇట్టి ఘటన పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# టియుసిఐ, పోరాట ఫలితంగానే ఇల్లెందులో కార్మికుల టెండర్లు దక్కాయి..

**- కన్వీనియన్స్ డ్రైవర్ల సీఎం పిఎఫ్ లెక్కలు తెలపండి: టీయుసిఐ**

ఇల్లందు, అర్బన్, ఆగష్టు 5, ప్రభాతవార్త :





ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్, టి యు సి ఐ, పోరాటం మూలనే కాంట్రాక్టు కార్మికుల కు వచ్చాయి అని అ సంగం నాయకులు యాకుబ్ షావాలి, మల్లెల వెంకటేశ్వరులు అన్నారు. మంగళవారం జిఎం ఆఫీస్ పరిధిలో డ్రైవర్ల జెకె సివిల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ జనరల్ బాడీలో రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి, ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు బ్రాంచ్ కార్యదర్శి కొత్తపల్లి రఘు పాల్గొని మాట్లాడుతూ జెకె సివిక్ మెయింటెనెన్స్ కార్మికుల టెండర్ 14 రోజుల తర్వాత పాత మ్యాన్ పవర్ వరకు వచ్చిందన్నారు. ఇది సంతోషకరం అని అన్నారు. కేటిసి సివిక్ మెయింటెనెన్స్ టెండర్లు రావడం కూడా శుభ పరిణామం అన్నారు. ఇంకా ఏరియా స్టోర్ రైల్వేసైడింగ్, డిబ్లాక్ రోడ్డు క్లీనింగ్, కోల్ శాంపిల్ టెండర్లు రావలసి ఉందన్నారు. జెకె సివిల్ రైల్వే సైడింగ్ డీ బ్లాక్ బెల్ట్ క్లీనింగ్ కార్మికుల జీతాలు కూడా కార్మికుల ఎకౌంటర్ జమ చేశారని వారు తెలియజేశారు. వెంటనే ఈటెండర్లను కూడా పిలిచి కార్మికులకు ఉపాధి కల్పించాలన్నారు. కన్వీనియన్స్ డ్రైవర్లతోపాటు కాంట్రాక్ట్ కార్మికుల సీఎం పిఎఫ్ లెక్కలు 2024, 25, లెక్కలు చూపించాలన్నారు. 2024 డ్రైవర్లకు సీఎం పీఎఫ్ కట్ అయిందన్నారు. కానీ డ్రైవర్లకు ఇంతవరకు లెక్కలు చూపించడం లేదని ఆవేదన చెందారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు వారి జీతంలో నుండి కట్టయిన, సీఎం పిఎఫ్ అమోంట్ ని కార్మికులకు చూపించాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో, కన్వీనియన్స్ యూనియన్ అధ్యక్షులు భూక్య రాజేష్, ఉపాధ్యక్షులు, అలీ భాయ్ అస్లాం సాయి వుట్ల రాజేష్, గుమ్మడి శివ శ్రీనివాస్ రవీందర్, తరుణ్ జగదీష్ చిలకమ్మా దుర్గ బాబురావు లింగమూర్తి స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి...

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

కొత్తగూడెం, ఆగస్టు 5 – ప్రభాతవార్త:



జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ఈ నెల 11వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం రోజున 1 నుండి 19 సంవత్సరాల వయసు గల వారందరికీ నులిపురుగులను నివారించే ఆల్బెండజోల్ మాత్రలను అందించాలన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ మరియు గిరిజన ఆశ్రమ పాఠశాలలు మరియు వసతి గృహాలలో ప్రతి విద్యార్థులకు మాత్రలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ మాత్రల ద్వారా పిల్లల్లో రక్తహీనత, బుద్ధిమధ్యం, చదువుల పట్ల ఏకాగ్రత పెంపొందుతుందన్నారు. విద్యాశాఖ, ఏఎన్ఎం, అంగన్వాడీలు సమన్వయంగా పనిచేసే ఈ ఒక్కరిని విడిచిపెట్టకుండా మాత్రలను అందివ్వాలి అన్నారు. ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, అంగన్వాడి పిల్లలకు మాత్రలు అందించాలన్నారు. అంగన్వాడి టీచర్లకు శిక్షణ ఇచ్చి వయసుల వారీగా మాత్రల డోస్ ఇవ్వాలన్నారు. భోజనం తర్వాతనే ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలన్నారు. పాత్రలు వేసే ప్రదేశంలో తగినంత త్రాగునీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. జిల్లాలో 3,36,136 మంది ఒకటి నుంచి 19 సంవత్సరాల వయసు గల వారు ఉన్నారని ఆయన తెలిపారు. వారి అందరికీ మాత్రలు అందించాలని తెలిపారు. ప్రత్యేక షెడ్యూల్ ని ఏర్పరచుకొని నులిపురుగుల నిర్మూలన మాత్రలు అందివ్వాలి అన్నారు. ప్రజలకు అల్బెండజోల్ మాత్రల ఉపయోగాలపై కళా జాతర బృందాలు మరియు మహిళా సమాఖ్యల ద్వారా విస్తృత అవగాహన కల్పించి, పిల్లలందరూ మాత్రలు తీసుకునేలా ప్రోత్సహించాలన్నారు. 11వ తేదీన మాత్రలు తీసుకొని వారికి 18వ తేదీన మాప్ ఆఫ్ డే నిర్వహించి మాత్రలు అందించాలన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలు అన్ని విద్యార్థులకు మాత్రలు అందేలా చూడాలని, అనంతరం నివేదికలు సమర్పించాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి నులిపురుగుల నిర్మూలలకు కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, సిపిఓ సంజీవరావు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా, డాక్టర్ తేజశ్రీ, డాక్టర్ స్పందన, డాక్టర్ మధురం, డాక్టర్ భూపాల్ రెడ్డి, ఎండి ఫయాజుద్దీన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఆవరణలో ప్లాంటేషన్ త్వరితగతిన పూర్తి చేయాలి...

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

కొత్తగూడెం, ఆగస్టు 5 – ప్రభాతవార్త:







ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఆవరణలో ప్లాంటేషన్ త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టర్ స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఆవరణలో జరుగుతున్న చెట్లు తొలగింపు మరియు పరిసరాల క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యూనివర్సిటీ ఆవరణలో నిర్మించబోవు భవనాల, కంప్యూటర్ ల్యాబ్లు, తరగతి గదులు వాటికి అనుగుణంగా ప్రదేశాన్ని చదును చేయాలని సూచించారు. యూనివర్సిటీ ఆవరణలో ఖాళీ ప్రదేశంలో విస్తృతంగా ప్లాంటేషన్ ప్రక్రియ చేపట్టాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించే పనస, టెకోమో, తెల్ల గన్నేరు మరియు మందారం మొక్కలను విస్తృతంగా నాటాలని ఆదేశించారు. యూనివర్సిటీ ఆవరణ అంతా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట పాల్వంచ మునిసిపల్ కమిషనర్ సుజాత, ఇంజనీరింగ్ సిబ్బంది, యూనివర్సిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లెందు వార్త

**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

# రైతాంగానికి సరిపడా యూరియాను సరఫరా చేయాలని ఎన్డి ధర్నా

ఇల్లెందు, అర్బన్, ఆగష్టు 5, ప్రభాతవార్త :



యూరియా కొరతను నివారించి రైతాంగానికి సరిపడా యూరియాను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మంగళవారం ఇల్లెందు వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు సిపిఐ(ఎమ్ ఎల్)న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవునూరి మధు మాట్లాడుతూ రైతాంగానికి సరిపడా యూరియాను అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని విమర్శించారు. నెలరోజులుగా యూరియా కొరకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. వెంటనే ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని యూరియా కొరతను నివారించేందుకు తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జె. సీతారామయ్య, కొక్కు సారంగపాణి, పూనెం రంగయ్య,కల్తీ వెంకటేశ్వర్లు,పర్షిక రవి,ఈసం కృష్ణ,ఎట్టి నరసింహారావు, అటికం శేఖర్, ఎనగంటి చిరంజీవి, రమేష్,లాజర్, బొమ్మెర్ల వీరన్న,, గూగులోత్ రామచందర్,మేకల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యరంగంలో పేరుక పోయిన సమస్యలను పరిష్కరించాలని పివైఎల్, పిఓడబ్ల్యూ ధర్నా

ఇల్లందు,అర్బన్, ఆగష్టు 5, ప్రభాతవార్త :




వైద్య రంగ లో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలనీ, సమస్యలు పరిష్కారం చేయాలనీ కోరుతూ ప్రగతిశీల యువజన సంఘం ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో ఇల్లందు ఆసుపత్రి ఎదుట ఆందోళన ధర్నా నిర్వహించారు.బుధవారం ప్రగతిశీల మహిళా సంఘం ఇల్లందు పట్టణ కార్యదర్శి లతక్క అధ్యక్షతన జరిగిన ఆందోళన కార్యక్రమం లో రాష్ట్ర అధ్యక్షడు మోకాళ్ళ రమేష్,రాష్ట్ర కమిటి సభ్యుడు మోతిలాల్,పి ఓ డబ్ల జిల్లా అధ్యక్షురాలు కోటక్క లు మాట్లాడుతూ, ఇల్లందు నియోజకవర్గం లో ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీ ని ఏర్పాటు చేయాలి అని,వంద పడకల ఆసుపత్రి ని తొందరగా పేదల కు అందుబాటులోకి తీసుకోరావాలని, వైద్య రంగాలలో డాక్టర్స్,నర్స్, పార్మాసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు వేలాది ఖాళీ గా ఉన్నాయి అని, వెంటనే భర్తీ చేయాలనీ, ఆప్థోమలోజిస్ట్, ఈ ఎన్ టీ , గుండెకి సంబంధించిన వైద్యుడిని, చిన్న పిల్లల వైద్యుడిని నియమించాలని, వర్షాకాలం ప్రారంభం అయింది అని, పాము తెలు కాటు వాక్సిన్ ని అందుబాటులో ఉండాలని, టైపాయిడ్, మలేరియా, డెంగీ లాంటి విష జ్వరాలు అరికట్టాలని, ఇల్లందు లో శవాల భద్రపరిచే గదిని ఆధునికరించాలని, రాత్రి సమయం లో డాక్టర్స్ ని అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని, కొందరు డాక్టర్స్ ప్రైవేట్ క్లినిక్ ని నిర్వహిస్తు సమయంపాలన పాటించడం లేదని ఆవేదన చెందారు. వైద్య రంగాల్లో సమస్య లు పరిష్కారం చేయకుంటే వైద్య శాఖ మంత్రి ని ముట్టడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రగతిశీల మహిళా సంఘం, ప్రగతిశీల యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ప్రతీ పేదవాడికి న్యాయం చేస్తున్న రేవంత్ సర్కార్

దమ్మపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త:

పేదల పక్షాన సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతీ పేదవాడికి రేవంత్ సర్కార్ న్యాయం చేస్తుందని జమేదారు బంజర కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే .జారె ఆదినారాయణ ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్‌కార్డులను అందజేశారు. ఈ మేరకు కాంగ్రెస్ నాయకులు తంగెళ్ల విశ్వనాధ్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళనుండి ఎదురుచూస్తున్న పేదలకు నేడు



ప్రజాప్రభుత్వంలో రేషన్‌కార్డులు దక్కాయన్నారు. ఈ కార్యక్రమంలో కుంజా వెంకటేశ్వరరావు, మొడియం మహేంద్ర, తామ ఆదినారాయణ, గోరం జగన్, మడివి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డులు పంపిణీ

దమ్మపేట రూరల్ ఆగస్టు 5 ప్రభాతవార్త :

నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు తాహసిల్దార్ భగవాన్ రెడ్డి పంచాయతీ కార్యాలయంలో మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదేశానుసారం మంగళవారం లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. 70 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డును పంపిణీ చేశామన్నారు. రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని అర్హులైన ప్రజలు దరఖాస్తు చేసుకోవచ్చుని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి,శ్రీను, మాజీ సర్పంచ్ అత్తులూరి వెంకట రామారావు, అధికార పార్టీ




నాయకులు చిన్నశెట్టి చిట్టిబాబు, యుగంధర్, పగడాల రాంబాబు, పెదబాబు, గట్ల సర్వేశ్వరరావు, కృష్ణ, తదితర నాయకులు పాల్గొన్నారు.

## మళ్ళీ వచ్చేది, ప్రజలు కోరుకునేది బీఆర్ఎస్సే

**- రైతులకు వరప్రదాయని కాళేశ్వరం..**

**- పినాకి ఘోష్ రిపోర్ట్ ముమ్మాటికీ కాంగ్రెస్ కమిషన్ రిపోర్టే**

**- గోబెల్స్ ప్రచారం చేయడంలో తలమునకలైన మంత్రులు**

**- రెండేళ్ళలో రెండులక్షల కోట్ల అప్పులు చేసిన కాంగ్రెస్...**

కొత్తగూడెం, ఆగస్టు 5 – ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర రైతులకు వరప్రదాయని 'కాళేశ్వరం' ప్రాజెక్టు అని, కరువు కాటకాలతో అల్లాడిన రాష్ట్ర ప్రజానీకానికి ముందుచూపుతో, మాజీ సీఎం కేసీఆర్ దార్శనికతతో నిర్మించుకున్న ప్రాజెక్టుపై తప్పుడు ప్రచారం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల, ప్రజల ఉసురుపోసుకుంటుందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆరోపించారు. మంగళవారం హైదరాబాద్ లోని బీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ మంత్రి హరీష్ రావు ఏర్పాటు చేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను జిల్లా పార్టీ కార్యాలయంలో ప్రత్యక్షప్రసారం చేయగా.. ఈ కార్యాక్రమానికి జిల్లా నలుమూలల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు హాజరై సావధానంగా విన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రేగా కాంతారావు మాట్లాడుతూ... కాళేశ్వరంపై వేసిన పినాకీ ఘోష్ కమిషన్ పూర్తిగా కాంగ్రెస్ కమిషన్‌గా పనిచేసిందని, అది పూర్తిగా కాంగ్రెస్ పార్టీ కమిషన్ రిపోర్టు మాత్రమేనని ఎద్దేవా చేశారు. కరువు, కాటకాలతో అల్లాడిన తెలంగాణ రాష్ట్రాన్ని సుభిక్షంగా చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో బతుకుదెరువు కోసం వలస పోయిన తెలంగాణ ప్రజలు రాష్ట్రం ఏర్పడ్డాక తిరిగి వచ్చి వ్యవసాయం చేసుకొని గౌరవంగా బ్రతుకుతున్నారని, అదే విధంగా ఇతర రాష్ట్రాల నుంచి లక్షలాది మంది వచ్చి ఇక్కడ పనులు చేసుకొని జీవనం సాగిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో రాష్ట్రాన్ని నవ్వులపాలు చేయాలనుకొని కుట్రలకు తెరలేపిందని కానీ వాళ్ళు చేస్తున్న పనుల వల్లే



ప్రజల ముందు నవ్వులపాలవుతున్నారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడటం కాంగ్రెస్ కు ఇష్టం లేదని, అందుకే అధికారంలోకి వచ్చిన సుమారు రెండేళ్ళలో రెండులక్షల కోట్ల అప్పులు చేసి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని, ఇచ్చిన ఏ హామీని కూడా సక్రమంగా అమలు చేయక కప్పదాటు వైఖరిని అవలంబిస్తోందని విమర్శించారు. బనకచర్ల ప్రాజెక్టుతో రాష్ట్రాన్ని ఎడారిగా మార్చాలనుకుంటుందని, డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగానే కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని అబద్దాలు చెబుతూ పబ్బం గడుపుకుంటుందన్నారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంతో విసుగుచెందారని, రెండేళ్ళు కూడా కాకుండానే ప్రజల్లో తీవ్ర అసంతృప్తి, అసహనం పెరిగిపోయాయని, మళ్ళీ అందరి చూపు కేసీఆర్ పైనే పడిందని, అందుకే ఎక్కడ సమావేశం పెట్టినా కేసీఆర్ ను తలుచుకుంటున్నారని, ఈ బాధలుపడలేకపోతున్నామని బహిరంగంగానే చెబుతున్నారని వివరించారు. మూడేళ్ళ తర్వాత వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే అని, అధికారంలోకి వచ్చాక కాళేశ్వరం ప్రాజెక్టులో కుంగిన రెండుపిల్లర్లకు మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, భద్రాచలం పార్టీ ఇన్చార్జ్ మానె రామకృష్ణ, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మీ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మంతపురి రాజుగౌడ్, కొట్టి వెంకటేశ్వర్లు, టీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు సంకుబాపన అనుదీప్, సిలివేరు సత్యనారాయణ, జయరాం, కాంపెల్లి కనకేష్, సింధు తపస్విని, పోతురాజు రవి, వి. పూజిత, భూపతి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## బెటాలియన్ పెట్రోల్ బంకులో కల్తీ...

**- అధికారులకు ఫిర్యాదు చేసిన వాహనదారుడు...**

సత్తుపల్లి ఆగస్టు 5 ప్రభాతవార్త :

సత్తుపల్లి మండలం గంగారంగ్రామంలో బెటాలియన్ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న హెచ్ పి పెట్రోల్ బంకులో కల్తీ జరిగినట్లు వాహనదారుడు మంగళవారం ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాడు. వివరాల్లోకెళ్తే గంగారం గ్రామానికి చెందిన కే లక్ష్మణరావు అనే వాహనదారుడు మంగళవారం సాయంత్రం 500 రూపాయలు కి తన మోటారు వాహనంలో పెట్రోల్ పోయించుకొని పెనుబల్లి వరకి వెళ్లేసరికి వాహనం ఆగిపోవడంతో అనుమానం వచ్చి అక్కడ మెకానిక్ ద్వారా మోటారు వాహనాన్ని విప్పదీసి చూడగా పెట్రోలు నీళ్ళలాగా ఉండటంతో వాహనం ఆగిపోయిందని



అనుమానం వచ్చింది. వెంటనే ఆ వాహనంలోని ఉన్న పెట్రోల్ ని సీసా లో నింపుకొని తను పెట్రోలు కొట్టించిన గంగారం బెటాలియన్ పెట్రోల్ బొంకు వద్దకు వచ్చి తనకు కల్తీ పెట్రోల్ పోశారని సీసాలో ఉన్నది చూపించి అడగ్గా తనకు బంకులో ఉన్న సిబ్బంది కేర్లెస్ గా నిర్లక్ష్యంగా ఎవరికి రాణి కల్తీ నీకు ఎట్లా వచ్చిందని జవాబు చెప్పారని , వీడియో ద్వారా సోషల్ మీడియాలో వైరల్ చేసి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు లక్ష్మణరావు తెలిపారు. ఈ బంకులో పెట్రోల్ కొట్టించుకునేవారు జాగ్రత్తగా పరిశీలించి తీసుకోవాలని నాకు లాగా ఎవరికీ

## బ్రహ్మాలకుంటలో గ్రామసభ

పెనుబల్లి, ఆగస్టు 05, ప్రభాతవార్త:

మండల పరిధిలోని బ్రహ్మాలకుంట గ్రామపంచాయితీలో పర్యాటక ప్రాంతమైన పులిగుండాలలో హోం స్టే భవన నిర్మాణాల కొరకు స్థల సేకరణ విషయమై అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ అధ్యక్షతన మంగళవారం బ్రహ్మాలకుంట గ్రామ పంచాయతీ నందు గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ డి. అన్నపూర్ణ, ఐటిడిఏ స్పెషల్ ఆఫీసర్ ఎల్. రాములు, ఏఈ (టీడబ్ల్యూ) పెనుబల్లి యశ్వంత్ కుమార్, పిఎస్ బ్రహ్మాలకుంట ఎన్. మాధవి, బెస్ట్ ఆఫీసర్ భరత్ కుమార్, గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ వి. జ్యోత్స్నా దేవి తదితరులు పాల్గొన్నారు.




## తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన



దమ్మపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త:

ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మల్కారం సెక్టార్ గంగులగూడెం అంగన్‌వాడీ సెంటర్‌లో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పిల్లల తల్లులకు, గర్భిణీ స్త్రీలకు ముర్రు పాల పై అవగాహన కల్పించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి చిన్నారులకు సామూహిక అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమాలను జరిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ వీరేంద్ర, అంగన్‌వాడీ టీచర్ రమాదేవి, పెద్దగొల్లగూడెం పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్‌లు తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుండి గ్రామాలలో వైద్య శిబిరాలు

**- డాక్టర్ మణిదీప్**

దమ్మపేట రూరల్ ఆగస్టు 5 ప్రభాతవార్త :



వర్షాకాలం నేపథ్యంలో వ్యాధులు ప్రబల కుండా దమ్మపేట పిహెచ్సి పరిధిలోని 50 గ్రామాలలో నేటి నుండి వైద్య శిబిరాలు ప్రారంభిస్తున్నట్లు పిహెచ్సి డాక్టర్ మణిదీప్ తెలిపారు. మొదటగా మండల పరిధిలోని కొమ్ముగూడెం గ్రామంలో వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని దీని ద్వారా జ్వర పీడితులను, వ్యాధిగ్రస్తులను గుర్తించి తగిన చికిత్స అందిస్తామని తెలిపారు. ప్రజలు వర్షాకాలం నేపథ్యంలో పలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. చుట్టు ప్రక్కల ప్రదేశాలలో చెత్తా,చెదారం,మురుగునీరు నిల్వ లేకుండా చూడాలని వీటివల్ల దోమలు పెరిగి డెంగ్యూ వంటి ప్రమాదకర జ్వరాలు వచ్చే అవకాశం ఉందన్నారు.శుభ్రతను పాటించడం ద్వారా వీటిని నివారించవచ్చని తెలిపారు. వేడి ఆహారం తీసుకోవాలని, చేతులను పరిశుభ్రంగా ఉంచాలని, ఫాస్ట్ ఫుడ్ కు దూరంగా ఉండాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జాగ్రత్తల తీసుకోవడం పాటించడం ద్వారా విష జ్వరాలు సోకకుండా నియంత్రంచవచ్చని తెలిపారు. గ్రామాల్లో నిర్వహించే వైద్య శిబిరాలను ప్రజల సద్వినియోగ పరుచుకోవాలని కోరారు.

# యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దు

- సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- ప్రజా ఆరోగ్యంపై ఇంటింటా సర్వే నిర్వహించాలి
- జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రామారావు



కామేపల్లి, ఆగష్టు 5 ప్రభాతవార్త: యువత మత్తు పదార్థా లకు అలవాటు పడి విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్ద ని జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రామారావు కోరారు. కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఆశా కార్యకర్తల మండల స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య పరచాలని కోరారు. ప్రజారోగ్యంపై సమగ్రంగా ఇంటింటా సర్వే నిర్వహించాలని అన్నారు. ప్రజలకు మెరుగై న వైద్య సేవలు అందించాలని అన్నారు. హైపర్ టెన్షన్, డయా బెటిక్, క్యాన్సర్ పై ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలకు ఈ సీజన్లో వచ్చే వ్యాధుల పై అవగాహన కల్పిం చి ప్రతిరోజు సర్వే చేయడం వలన డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వ్యాధులను అరికట్టవచ్చును అన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ శిరీష, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ దుర్గా, హెచ్ ఈ ఓ కే. వెంకటేశ్వర్లు, హెల్త్ సూపర్వైజర్లు జె. శ్రీనివా సరావు, రాధాకృష్ణ, నరేంద్ర నాయక్, లక్ష్మి, హెల్త్ అసిస్టెంట్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదర్శ కమ్యూనిస్ట్ యోధుడు దొండపాటి: భాగం

కొనిజర్ల ఆగస్టు 5 ప్రభాతవార్త:



పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడి ఖమ్మం ఉమ్మడి జిల్లాలో సిపిఐ విస్తరణకు సూత్రధారి, పాత్రధారిగా వ్యవహరించిన ఆదర్శ కమ్యూనిస్టు యోధుడు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, కామ్రేడ్ దొండపాటి వెంకయ్య అని తెలంగాణ రాష్ట్ర సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు పేర్కొన్నారు మంగళవారం నాడు కొనిజర్లలో, సిపిఐ కార్యదర్శి స్వర్ణ రమేష్ అధ్యక్షులు జరిగిన అమరజీవి దొండపాటి వెంకయ్య 47 వర్ధంతి సభలో వారు పాల్గొని ప్రసంగించారు కేంద్రంలో బిజెపి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారు వారు ఆరోపించారు. పాలకుల నిర్లక్ష్యం వల్ల దేశంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక యువతి యువకులు నిరాశకు గురవుతున్నారని వారు విమర్శించారు. ఆనాటి త్యాగ వీరుల స్ఫూర్తితో తమ సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలకు సమాయత్తం కావాలని వారు పిలుపునిచ్చారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సుదీర్ఘమైన పోరాటాల ద్వారా పేద ప్రజలందరికీ సాగు భూములు, ఇళ్ల స్థలాలు, ఇల్లు పేదలకు అందించిన ఘనత సిపిఐ పార్టీకి దక్కిందని పేర్కొన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో సిపిఐ బలాన్ని పెంచుకునే విధంగా కార్యకర్తలు సమాయత్తం కావాలని వారు పిలుపునిచ్చారు. స్థానిక ప్రజా సమస్యలకు పరిష్కారానికి సిపిఐ కార్యకర్తలు కృషి కొనసాగించాలని వారు తెలిపారు. ఈ సభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్రబాబు, దొండపాటి రమేష్, తోట రామాంజనేయులు, లక్ష్మీనారాయణ సిపిఎం నాయకులు కొప్పుల కృష్ణయ్య మండల సిపిఐ కార్యదర్శి గడల భాస్కర్ సహాయ కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్ దొండపాటి లక్ష్మి, జిల్లా సమితి సభ్యులు పావగంటి సుదర్శన్, సీనియర్ నాయకులు పివి రావు, కొనేజర్ల సిపిఐ సహాయ కార్యదర్శి తోటపల్లి సీతారాములు, తండు సోమయ్య, సిపిఐ నాయకులు వ్యాస వెంకటేశ్వర్లు దేరంగుల, లక్ష్మయ్య కంప సాటి వెంకన్న పిట్టల రాంబాబు గొద్దు గోర్ల శ్రీను రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# కార్మికులకు ప్రభుత్వ పథకాలు అమలు చేయాలి..

- వ్యవసాయ కార్మిక సంఘాలు తాహసిల్దార్‌కు వినతి



కొణిజర్ల జూలై 05 ప్రభాతవార్త: భారతీయ కిస్తాన్ మజ్దూర్ యూనియన్ అనుబంధ సంఘం కొణిజర్ల మండల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక మండల రెవిన్యూ కేంద్రాలలో ఉన్న అధికారులకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని తెలిపారు .ఇప్పుడు వాగ్దానాలను పక్కనపెట్టి వ్యవసాయ కార్మికుల సమస్యలను గాలికి వదిలేసారని విమర్శించారు. భూమిలేని వ్యవసాయ కార్మిక మహిళలకు 12,000 ఆత్మీయ భరోసా పథకం కింద అందిస్తామని హామీ ఇచ్చారు , కానీ జాతీయ ఉపాధి హామీ పథకం లో ఉన్న మహిళలకే ఇది వర్తిస్తుందని మెలిక పెట్టారని ,ఇట్టి నిబంధనను తొలగించి వెంటనే ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు నిండిన వ్యవసాయ కార్మికులు కూడా పెన్షన్ అందించాలని కోరారు . పెన్షన్ అందుకుంటున్న లబ్ధిదారులకు హామీ ఇచ్చిన విధంగా పెన్షన్లు పెంచాలని కోరారు. సహజంగా అసహజంగా మరణానికి గురి అయ్యే వ్యవసాయ కార్మికులకు కూడా బీమా పథకాన్ని అమలు చేయాలని అన్నారు . పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని భారతీయ కిసాన్ మజ్దూర్ పిలుపులో భాగంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పిట్టల రాంబాబు కొణిజర్ల మండల కేంద్రంలో ఉన్న డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందించారు . ఈ కార్యక్రమంలో సిపిఐ కొణిజర్ల మండల కార్యదర్శి గడల భాస్కర్ రావు, మండల కమిటీ సభ్యులు యాస వెంకటేశ్వరరావు, గడల శ్రీనివాసరావు , వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చింతల మల్లయ్య పెనుగొండ వెంకటి అడపా వెంకయ్య లక్ష్మయ్య కె ప్రసాద్ పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యమే ప్రగతికి నాంది

- కామేపల్లి మండల ప్రజా పరిషత్ సూపరిండెంట్ టీ.నరేందర్



కామేపల్లి, ఆగష్టు 5 ప్రభాతవార్త: పారిశుద్ధ్యమే ప్రగతికి నాంది అని కామేపల్లి మండల ప్రజా పరిషత్ సూపరిండెంట్ టి.నరేందర్ అన్నారు. ఎంపిడీ వో జి.రవీందర్, ఎంపీఓ పి. ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం కామేపల్లి పంచాయతీలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించారు. రహదారికి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను, ముళ్లపదలను, చెత్తాచెదారంను తొలగించారు . పరిసరాల పరిశుభ్రత పై స్థానికులకు అవగాహన కల్పించారు. సైడ్ కాల్వలో పూడికతీత పనులను నిర్వహించారు. నిల్వ ఉన్న మురికి నీటిని తొలగించారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి, రామకృష్ణపురం, జోగ్గూడెం, ఊట్కూర్ పంచాయతీ కార్యద ర్శులు ఫజల్, వత్సవాయి రవికుమార్, వెంకటేశ్వర్లు, నాగలక్ష్మి, మిషన్ భగీరథ వర్క్ ఇన్స్పెక్టర్ అంజుమ్ రాజు, గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్లు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# లక్ష రూపాయల విలువచేసే సెల్‌ఫోన్లను రికవరీ చేసిన వైరా ఎస్సై రామారావు

- ఐదు సెల్ ఫోన్లు బాధితులకి అందజేత

వైరా ఆగస్టు 5 ప్రభాతవార్త:



వైరా మండలంలో గత కొంత కాలంగా చోరీ అవుతున్న అలాగే పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను అతి తక్కువ సమయంలో వైరా పోలీసులు రికవరీ చేశారు. బాధితుల నుంచి వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో సాంకేతిక పరిజ్ఞానంతో 1లక్షలు విలువ చేసే 5 సెల్‌ఫోన్లను రికవరీ చేసి, వాటిని బాధితులకు అందించారు. వైరా ఎస్సై రామారావు మాట్లాడుతూ ప్రజలు ఎవరు పాత మొబైల్ ఫోన్ల ను కొనరాదని మొబైల్ ఫోన్లను జాగ్రత్తగా ఉంచుకోవాలని నేరస్తులు దొంగలించిన మొబైల్ ఫోన్లను దుర్వినియోగం చేసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫోన్ లను రికవరీ చేయడంలో కృషి చేసిన పోలీస్ సిబ్బందినీ అభినందించారు. బాధితులు సెల్ ఫోన్లు తీసుకున్న అనంతరం ఎస్సై రామారావుకి పోలీసు సిబ్బందికి కృతజ్ఞతలు చెప్పారు.

# ఐజేయు టియుడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడు బాబురావును సన్మానించిన ప్రముఖులు



కొణిజర్ల ఆగస్టు 5 ప్రభాతవార్త: సీనియర్ జర్నలిస్ట్, మదర్ థెరిస్సా ,మాజీ రాష్ట్రపతి స్వర్గీయ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ అవార్డు గ్రహీత, ఐజేయుటీయూడబ్ల్యూజే ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మోటపోతుల బాబురావును మంగళవారం ప్రముఖులు దుస్సాల్వాతో సన్మానించారు. ఖమ్మం పట్టణంలోని శ్రీ బాలాజీ రియల్ ఎస్టేట్ గ్రూప్ ఆఫ్ సంస్థల ప్రధాన కార్యాలయంలో ప్రముఖులు ఐజేయుటీయూడబ్ల్యూజే తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ కె రామనారాయణ, బాలాజీ గ్రూప్ ఆఫ్ సంస్థల చైర్మన్ వత్సవాయి రవి బాబురావును దుస్సాలువాతో అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఅనేక సంవత్సరాలుగా జర్నలిస్టుగా సేవలందిస్తూ సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవడంతోపాటు మంచి గుర్తింపు పొందినటువంటి బాబురావు సన్మానించటం తమకు ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. జర్నలిస్టుల ఐజేయు యూనియన్ లో అనేక సంవత్సరాలుగా పనిచేస్తూ జిల్లా కార్యవర్గ సభ్యులుగా కొనసాగుతున్న బాబురావును ఇటీవల జరిగి జిల్లా నాలుగో మహాసభల సందర్భంగా ఉపాధ్యక్షుడిగా ఎన్నిక చేయటం మంచి పరిణామం అని వారు తెలియజేశారు. రానున్న కాలంలో మరిన్ని ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని ఆయురారోగ్యాలతో ఉండాలని వారు దీవెనలను అందించారు. వారితోపాటు పలువురు శ్రీ బాలాజీ గ్రూప్ ఆఫ్ సంస్థలసీనియర్ డైరెక్టర్స్ ఎస్కే తాజుద్దీన్, శ్రీశైలం, వసీం, ఖమ్మం పట్టణ ఐజయునేత సిహెచ్ శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# గ్రామీణ వికాసం బీజేపీతోనే సాధ్యం...

## - ఇంటింటికి బిజెపి బృందం...



*సత్తుపల్లి ఆగస్టు 5 ప్రభాతవార్త :*

రాష్ట్ర భారతీయ జనతా పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల3 నుండి 5 తేదీలో ఇంటింటికి బీజేపీ ప్రచారం చేపట్టాలని ఇచ్చిన పిలుపుమేరకు సత్తుపల్లి మండలం బేతుపల్లి గ్రామంలో బీజేపీ మాజీ మండల అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు. బూత్ అధ్యక్షులు పాలకొల్లు రోజా రాణి, పాకనాటి హరిబాబు, మునుగొండ స్రవంతి "ఘర్ ఘర్ బీజేపీ" ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా మెదక్ జిల్లా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభలు కరణం పరిణిత (మహాసపర్క అభియాన్ ప్రముక) తో బిజెపి రాష్ట్ర నాయకులు ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వర రావు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు స్థానిక సంస్థల ఖమ్మం జిల్లా కన్వీనర్ ఇవి రమేష్ , పుల్లారావు యాదవ్,జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవ రావు పాల్గొని ప్రధాని మోడీ దేశవ్యాప్తంగా ప్రజలకు అందిస్తున్న అభివృద్ధి పథకాలను వివరించారు. రాష్ట్ర భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు గ్రామంలో ఉన్నటువంటి ప్రతి ఇంటికి బిజెపి కార్యకర్త వెళ్లి గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మోసాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపడుతున్నటువంటి విషయాన్ని ప్రజలకు వివరించి కేంద్ర ప్రభుత్వం పథకాలను ప్రతి ఇంటికి తెలియచేయాలనే ఒక దృఢ సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని వారన్నారు.ప్రతి బూత్ అధ్యక్షుడు కనీసం 100 ఇండ్లను సందర్శించి మోదీ సందేశం చెప్పాలన్నారు.గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు అవినీతిలో మునిగిపోయాయని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మంద శివకృష్ణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆచంట నాగ స్వామి, మాజీ కౌన్సిల్ సభ్యులు మట్ట ప్రసాద్, శివ, సాయి, బండి ఆంజనేయులు, ప్రసాద్, వేంసూర్ మండల అధ్యక్షులు పరసా రాంబాబు,పట్టణ అధ్యక్షులు బానోతు విజయ్,తల్లాడ మండల అధ్యక్షులు నాగులు, ఉబ్బల కృష్ణ, పాల నాగ సురేంద్ర రెడ్డి, వేంసూర్ మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మెరుగు శేషగిరిరావు, కార్తీక్ యాదవ్, మధుసూదన్ రెడ్డి, వెంకట రెడ్డి, శ్రీనివాస్, అశోక్, ఈడ గణేష్ గౌడ్. తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఉద్యోగుల కాలనీలో కార్ షెడ్ నిర్మాణలు చేపట్టాలి...

## - జి.ఎంకు వినతిపత్రం ఇచ్చిన ఐఎన్టీయూసీ రజాక్...



*సత్తుపల్లి ఆగస్టు 5 ప్రభాతవార్త :*

సత్తుపల్లిలో సింగరేణి ఉద్యోగుల నివసిస్తున్న పి.వి.ఎన్ సెంటర్ కాలనీ లో ఉన్న ఎం.డి బ్లాక్ కోటర్స్ , ఎం.సి బ్లాక్ కోటర్స్ లకు ఉద్యోగుల వెహికల్స్ పార్కింగ్ చేసుకోవడానికి అనుకూలంగా షెడ్ నిర్మాణాలు చేపట్టాలని ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆధ్వర్యంలో జనరల్ మేనేజర్ శాలెం రాజు కు మంగళవారం ఐఎన్టీయూసీ నాయకులు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం వైస్ ప్రెసిడెంట్ రజాక్ మాట్లాడుతూ కాలనీలో ఇతర మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని, అదేవిధంగా జే.వి.ఆర్ ఓసీపీలో దుర్గాదేవి అమ్మవారి ఆలయంకు దగ్గరలో ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి మొక్కులు చెల్లించే విధంగా షెడ్ నిర్మాణం చేపట్టాలని ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహల్లాద్ ను కోరడం జరిగిందని తెలియజేశారు. పై విషయాలపై జనరల్ మేనేజర్ షలెం రాజు సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు పంపిస్తారని హామీ ఇచ్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తీగల క్రాంతికుమార్, పోశం శ్రీనివాస్, అశ్వక్, మల్లారపు కొమరయ్య, సీతారామరాజు, రామారావు ( ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ ఓసి ), బాలాజీ ( ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసీ ), పోగుల నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ సి.హెచ్.పి ) కోటి, రమేష్, నవీన్, రామకృష్ణ, అఫ్రోజ్, రత్నాకర్, పొట్టి కిరణ్, దావూద్, మోహన్, గుమ్మడి వెంకటేశ్వర్లు, సందీప్, రాజశేఖర్, ఈశ్వర్, హరికుమార్, షట్రక్ బాబు, రాజేందర్, ఇక్బాల్, శ్రీను , మురళి, తిరుపతి ఇతర ముఖ్య నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# బోడేపూడి సేవలు, పోరాటాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి



*తల్లాడ, ఆగస్టు 05, పభాతవార్త :*

మాజీ మధురై ఎమ్మెల్యే, సిపిఎం మాజీ జిల్లా కార్యదర్శి, రాష్ట్ర మాజీ కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ శాసనసభ పక్ష నాయకుడు అమరజీవి కామ్రేడ్ బోడేపూడి వెంకటేశ్వరరావు సేవలు, పోరాటాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు అన్నారు. స్థానిక దొడ్డా కృష్ణయ్య భవనంలో మంగళవారం జరిగిన బోడేపూడి వర్ధంతి సభలో ఆయన మాట్లాడుతూ బోడేపూడి ఆశయాలను కొనసాగించడమే మన ముందున్న కర్తవ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లమోతు మోహన్‌రావు, తమ్మిశెట్టి శ్రీనివాసరావు, గుంటుపల్లి వెంకటయ్య, చల్లా నాగేశ్వరరావు, షేక్ మస్తాన్, తమ్మిశెట్టి నాగమణి, మొండ్రు నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# మోటార్ న్యూట్రాన్ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం



*తల్లాడ, ఆగస్టు 05, పభాతవార్త :*

మండల పరిధిలోని కుర్నవల్లికు చెందిన శీలం కృష్ణారెడ్డి మోటార్ న్యూట్రాన్ వ్యాధితో బాధపడుతుండగా రిటైర్డ్ రెడ్డీస్ అసోసియేషన్ నేతలు ముందుకు వచ్చి కుటుంబాన్ని ఆదుకున్నారు. గత కొంత కాలం నుండి వింత వ్యాధితో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుండగా ఈ విషయం రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు తెలుసుకుని సోషల్ మీడియాలో ప్రచారం చేయగా స్పందించి కుటుంబాన్ని ఆదుకోవడం కోసం ముందుకు వచ్చి రూ. 2 లక్షలు ఆర్థిక సహాయం అందజేశారు. దీంతో రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు దగ్గుల మాధవరెడ్డి, బొగ్గుల వెంకటరామిరెడ్డి, దగ్గుల రఘుపతిరెడి, భీమిరెడ్డి కృష్ణారెడ్డి, అజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

# రెండవరోజు ఐదుగురికి అస్వస్థత



*కల్లూరు, ఆగస్ట్ 05, ప్రభాతవార్త:*

గిరిజన ఆశ్రమ పాఠశాలలో రెండవ రోజు ఐదుగురు విద్యార్థినీలకు ఉదయం ఇడ్లీ తినగానే అస్వస్థతకు గురై ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలియగానే రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్, మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ దేవి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రరావు, ఏనుగు సత్యంబాబు లతోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి గిరిజన ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి మెనూ పాటించడం లేదని భోజనంలో రాళ్లు, మిరగలు, ముక్క పురుగులు, తెల్లపురుగులు ఉంటున్నాయని తెలిపారు .ఆయన వెంట సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్ రావు నాయకులు పాల్గొన్నారు.




# వ్యవసాయ కూలీల సమస్యలు పరిష్కరించండి

## - బికేయంయు జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దండు ఆదినారాయణ

*వేంసూర్, ఆగస్టు 5, ప్రభాతవార్త:*



వ్యవసాయ కూలీల న్యాయమైన సమస్యలను పరిష్కరించి వారికి 50 సంవత్సరాల నుండి ప్రతి ఒక్కరికి వృద్ధాప్య పెన్షన్ నెలకు 6000 రూపాయలు ఇవ్వాలని,భూమిలేని ప్రతి కుటుంబానికి రెండు ఎకరాల భూమి ఇవ్వాలని,పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని,మహాలక్ష్మి పథకం ద్వారా 2500 రూపాయలు ఇవ్వాలని,ఇందిరమ్మ భరోసా పథకం అమలు చేయాలని,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఖమ్మం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దండు డిమాండ్ చేశారు.వ్యవసాయ కార్మికుల సమస్యలపై మంగళవారం రోజు వేంసూర్ తహసీల్దార్ మాణిక్యరావు కి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ కూలీల బతుకులు అగమ్య గోచరంగా మారాయని ధరల మీద ధరలు పెరిగి పేదలు బతకలేని పరిస్థితి ఏర్పడిందని,వ్యవసాయ కూలీలకు నిత్యవసర సరుకులు ధరలు సబ్సిడీపై అందించాలని,ఆయన డిమాండ్ చేశారు.ఉపాధి హామీ కూలీల పట్ల నరేంద్ర మోడీ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని ఉపాధ్యాయ కూలీలకు వ్యవసాయ కూలీలకు ఉచితంగా 10 లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం బికేయంయు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే.రంజాన్ బి,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా పాలకుర్తి వీరయ్య,వేంసూరు మండల కార్యదర్శి వెంకటమ్మ,సిపిఐ వేంసూరు శాఖ కార్యదర్శి లాల్ మహమ్మద్,ఇట్ట వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జేవిఆర్ సిహెచ్‌పిలో సమస్యలు పరిష్కరించండి...

## - ఏఐటీయూసీ బృందం...



*సత్తుపల్లి ఆగస్టు 5 ప్రభాతవార్త :*

సత్తుపల్లి జేవిఆర్ సి హెచ్ పి లో సమస్యలపైఏఐటీయూసీ పిట్ కార్యదర్శి ప్రసాద్ ఆధ్వర్యంలో సత్తుపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు ధారా భీమయ్య, జే వి ఆర్ ఓసి పిట్ కార్యదర్శి జి నరసింహారావు లు సిహెచ్ పి డి జి ఎం సోమశేఖర్ని మంగళవారం కలిసి స్థానిక సమస్యల పైన చర్చించడం జరిగినది .దీనికి సానుకూలంగా స్పందించిన డీజీఎం సోమశేఖర్ స్థానిక సమస్యలైనటువంటి ఆర్ఓ వాటర్ ప్లాంట్ ను త్వరితగతిన రిపేర్ చేపిస్తానని, సి ఆర్ సి సైజర్ల దగ్గర క్యాబిన్ త్వరలో ఏర్పాటు చేపిస్తానని, క్యాంటీన్ వెనుక డ్రైన్ నిర్మాణం త్వరలో పూర్తి చేపిస్తానని తదితర సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని ఏఐటియుసి నాయకులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుశీల్ కుమార్, బి శ్రీనివాస్, జక్కం శెట్టి శ్రీను, గుత్తుల నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# అందరు సమన్వయంతో పని చేసి సాధారణ ప్రసవాలను పెంచాలి

## - డిసిహెచ్ఎస్ డాక్టర్ కేశగానే రాజశేఖర్ గౌడ్ వెల్లడి



నేలకొండపల్లి ఆగస్టు 5 ప్రభాతవార్త:

హాస్పిటల్ వైద్యులు, సూపర్వైజర్స్, సిస్టర్స్, ఆశా కార్యకర్తలు అందరు కలిసి సమన్వయంతో పని చేస్తూ సాధారణ ప్రసవాలు పెంచాలని డిసిహెచ్ఎస్ డాక్టర్ కేశగానే రాజశేఖర్ గౌడ్ వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్. ఆర్. శ్రావణ్ కుమార్ అధ్యక్షతన ఆశ డే కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో డాక్టర్ రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ సాధారణ ప్రసవాలు పెంచడం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ బి.చందునాయక్ మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు, సిస్టర్స్ అందరు గ్రామాలలో ఉండే ప్రతి ఇంటిని సందర్శించి గర్భిణీ స్త్రీల పేర్లు నమోదు చేయాలని ఆయన చెప్పారు. గర్భిణీ స్త్రీలకు ప్రతి నెల ఆశా కార్యకర్తలు, సిస్టర్స్ నేలకొండపల్లి లోని సామాజిక ఆరోగ్య కేంద్రంకు తీసుకు వచ్చి అన్ని రకాల పరీక్షలు చేయించి, ఒకవేళ రక్తహీనత ఉన్నట్లయితే వారికి డాక్టర్ చేత ఐరన్ శుక్రోజ్ ఇంజక్షన్లు ఇప్పించాలని ఆయన చెప్పారు. ప్రతి నెల అంగన్వాడి సెంటర్ నందు వారికి పౌష్టిక ఆహారం ఇప్పించాలని, సాధారణ కాన్పు కోసం ప్రతిరోజు వారికి చిన్నచిన్న వ్యాయామాలు, యోగాలు చేయించాలని ఆయన చెప్పారు. సాధారణ కాన్పుల వలన కలిగే ప్రయోజనాలను ఆయన వివరించి చెప్పి సాధారణ ప్రసవాలు పెంచాలని ఆయన ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రభలకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆయన చెప్పారు. ప్రతి ఇంటిని సందర్శించి డ్రై డే కార్యక్రమాలు నిర్వహిస్తూ జ్వరం కేసుల వివరాలను సేకరించి వారికి మందులు పంపిణీ చేయాలని, మూడు రోజుల కంటే ఎక్కువగా జ్వరం వస్తే వెంటనే నేలకొండపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రంకి రిఫర్ చేయాలని తర్వాత జ్వరం తగ్గే వరకు వారిని ఫాలోఅప్ చేయాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో సి.హెచ్.సి డాక్టర్ బి. మంగళ, డాక్టర్ ఎన్ .నాగమణి, డాక్టర్ ఎండి సన, డాక్టర్ బి.అర్జున్ గౌతమ్, సీహెచ్ ఓ శాంతిరాణి, హెచ్.ఇ.ఓ లు ఎస్. చంద్రశేఖరరావు, బి.వీరన్న, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోరుతూ మంత్రి పొంగులేటికి వినతి పత్రం అందజేసిన పాలేరు డివిజన్ కాంగ్రెస్ నేత రావెళ్ళ కృష్ణారావు



నేలకొండపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త :

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ గృహాలు, రేషన్ కార్డులు అందించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డికి పాలేరు డివిజన్ కాంగ్రెస్ నాయకులు, మూటాపురం సొసైటీ మాజీ డైరెక్టర్ రావెళ్ళ కృష్ణారావు విజ్ఞప్తి చేశారు. మంగళవారం మంత్రి క్యాంపు కార్యాలయం నందు ఆయన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. మండలంలోని వివిధ గ్రామాల్లో రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారని, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూములను అర్హత కలిగిన వారికి అందించాలని ఆయన అన్నారు. నేలకొండపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను తరలించకుండా కొనసాగించాలని, మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందే విధంగా చూడాలని ఆయన కోరారు. అలాగే పలు సమస్యలను ఆయన మంత్రికి విన్నవించారు. సమస్యలపై మంత్రి పొంగులేటి సానుకూలంగా స్పందించారని ఆయన చెప్పారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో పాలేరు నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సేవల కృషికి ప్రశంసా పత్రం అందుకున్న ఏఎన్ఎం మడకం పొన్నారి




అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 05(ప్రభాతవార్త):

వెనుకబడిన ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించినందుకుగాను ప్రశంస పత్రాన్ని ఏఎన్ఎం మడకం పొన్నారి అందుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో ఏఎన్ఎం(ఆక్సులరీ నర్స్ మిడ్వైఫ్)పొన్నారిని అభినందించి. కలెక్టర్ జితేష్ వి పాటిల్, డిఎంహెచ్ఓ జయలక్ష్మి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అన్నపురెడ్డిపల్లి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పెంట్లం గ్రామపంచాయతీ ఆరోగ్య ఉపకేంద్రంలో పొన్నారి విధులు నిర్వర్తిస్తోంది. సంపూర్ణత అభియాన్లో భాగంగా గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి. మందులు పంపిణీ చేయడం. పిల్లలకు టీకాలు వేయడం. గర్భిణి స్త్రీల నమోదు ప్రక్రియతో పాటు ఆరోగ్య సంరక్షణ చర్యలను తీసుకుంటు.. ఇంటింటి సర్వే నిర్వహించటం. వయస్సు పైబడిన వారికి డయాబెటిస్, అధిక రక్తపోటు, అంటు వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్సలు అందిస్తూ పరిసరాల పరిశుభ్రత, పలు ఆరోగ్య సూచనలు ఇస్తూ విధి నిర్వహణలో అంకితభావంతో మెరుగైన ఆరోగ్య సేవలు కృషికి గుర్తింపుగా సంపూర్ణత అభియాన్ ప్రశంసా పత్రాన్ని ఉన్నతాధికారులు అందజేశారు. ఈ సందర్భంగా మడకం పొన్నారిని పలువురు ఆరోగ్య శాఖ సిబ్బంది, మిత్రులు, శ్రేయోభిలాషులు, ప్రజలు తదితరులు అభినందించారు.

# పాలకుల అవినీతి పాపమే పేదరికం

## - బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్దినేని కర్ణ కుమార్



ఏదులాపురం మున్సిపాలిటీ ప్రభాతవార్త :

పాలకుల అవినీతి అక్రమ సంపాదన లంచగొండితనంతో దేశంలోని నలభై శాతం జనాభా ఒక్కపూట కడుపునింపుకొని, రెండూ పూటలు ఆకలితో అలమటిస్తూన్న పేదరికంలో మగ్గుతున్నారని బి కే ఎన్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్దినేని కర్ణకుమార్ అన్నారు. ఖమ్మం జిల్లా సమితి ఇచ్చిన జిల్లా వ్యాప్త పిలుపు మేరకు ఖమ్మం రూరల్ రెవెన్యూ కార్యాలయంలో వ్యవసాయ కార్మికుల సమస్యలుపై ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తహసిల్దార్ రాంప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రధాన భూమిక పోషించేది వ్యవసాయ కార్మికులేనని వారి పట్ల కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కనీస సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని ఆయన అన్నారు. తక్షణమే ప్రభుత్వాలు స్పందించి వ్యవసాయ కూలీ మహిళలందరికీ ఆత్మీయ భరోసా ద్వారా సంవత్సరానికి 12,000 ఇవ్వాలని 50 సంవత్సరాలకే వృద్ధాప్య పెన్షన్ 6000 ఇవ్వాలన్నారు. వృద్ధాప్య వికలాంగ పెన్షన్లు పెంచుతామన్న ప్రభుత్వ హామీలు నిలబెట్టుకోవాలన్నారు. పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఒకే విడతలో ఇవ్వాలని ఇంటి స్థలం లేని వారికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలు సహజ అసహజ ప్రమాద మరణాలకు గురైన వారికి ఐదు లక్షల రూపాయలు బీమా వర్తించే విధంగా ప్రభుత్వ పథకం అమలు చేయాలని భూమిలేని వ్యవసాయ కూలీలకు కూలి భరోసా సంవత్సరానికి 40,000 ఇచ్చి ఆదుకోవాలని. భూమిలేని పేదలకీ ప్రభుత్వ భూములను గుర్తించి భూ పంపిణీ చేయాలన్నారు. పేద ప్రజలందరికీ రేషన్ షాప్ ద్వారా నెలకు సరిపడా నిత్యవసర సరుకులు బియ్యం పంపిణీ చేయాలని. పోడు సాగుదారులందరికీ పట్టాలు ఇవ్వాలని. వ్యవసాయ కూలీలందరికీ ఉపాధి హామీ పథకం ద్వారా 200 రోజులు పని కల్పించే విధంగా ప్రభుత్వం భరోసా ఇవ్వాలని వ్యవసాయ కూలీలను పేద ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలది అని పాలకులు గుర్తు ఎరగాలని ఆయన అన్నారు. దోపిడీ లేని నవ సమాజం కోసం పేద ప్రజలు పోరాటాలు నిర్వహించాలని అప్పుడే పేదరికం లేని సమాజం ఏర్పడుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బత్తిని సీతారాములు. జిల్లా నాయకులు బట్టు బాబురావు. మండల నాయకులు బండి మాధవరావు. దాసరి పున్నయ్య. కళ్లెం ముత్తయ్య. కొత్తకొండ సీతారాములు. సైదులు తదితరులు పాల్గొన్నారు




# వ్యవసాయ కార్మిక మహిళలకు ఆత్మీయ భరోసా కింద 12వేలు ఇవ్వాలి

## - తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు కాశబోయిన అయోధ్య డిమాండ్

## - మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత

నేలకొండపల్లి ఆగస్టు 5 ప్రభాతవార్త:



భూమిలేని వ్యవసాయ కార్మిక మహిళలు అందరికీ ఆత్మీయ భరోసా పథకం ద్వారా సంవత్సరానికి రూ.12 వేలు ఇవ్వాలని, ఉపాధి హామీ (ఎన్ఆర్ఈజీఎస్ )లో పని చేసిన వారే అర్హులనే ప్రభుత్వ నిబంధనను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు కాశబోయిన అయోధ్య డిమాండ్ చేసారు. వ్యవసాయ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు కాశబోయిన అయోధ్య ఆధ్వర్యంలో మండల వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధి బృందం మంగళవారం నేలకొండపల్లి మండల తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాశబోయిన అయోధ్య మాట్లాడుతూ 50 ఏళ్లు నిండిన వ్యవసాయ కార్మికులకు వృద్ధాప్య పెన్షన్ రూ.6వేలు ఇవ్వాలని, వికలాంగుల పెన్షన్ ను రూ.6వేలకు పెంచాలని ఆయన చెప్పారు. ప్రజా పాలన సదస్సులో దరఖాస్తు చేసుకున్న అర్హులైన పేదలందరికీ ఒకే విడతలో ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వాలని, ఇంటి స్థలం లేని వారికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆయన అన్నారు. గ్రామాలలో వ్యవసాయ భూమిని గుర్తించి భూమిలేని కుటుంబాలకు ప్రభుత్వం భూ పంపిణీ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల సిపిఐ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, సంఘం నాయకులు మద్దేల కాళస్త్రి, బండి నరసింహారావు, పల్లపు వీరభద్రం, గుడిమెట్ల శ్రీనివాసరావు, బడుగు మాధవరావు, మూడు శ్రీనివాసరావు, పల్లపు వీరబాబు, పల్లపు ఆదినారాయణ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ చేరిన ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి



సత్తుపల్లి ఆగస్టు 5 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించి రాష్ట్ర గవర్నర్ దగ్గరకి బిల్లు పంపించడం జరిగింది. ఇట్టి రిజర్వేషన్ బిల్లు కేంద్రంలో ఆమోదించాలని రాష్ట్ర ప్రదేష్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సహసర మంత్రులు, ఎమ్మెల్యేలు ఎంపీలు ఎమ్మెల్సీలు ప్రజాప్రతినిధులు తోపాటు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు మంగళవారం దేశ రాజధాని ఢిల్లీ చేరుకున్నారు. బుధవారం నాడు దేశ రాజధాని ఢిల్లీలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజన్నతో పాటు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు మంత్రులు తో జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయనున్నారు. మరుసటి రోజు గురువారం బీసీలకు 42 అమలు చేయాలని రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ ను కలిసి మెమోరాండం ఇవ్వనున్నారు.

# విద్యా ప్రమాణాలు పెంచేందుకు పటిష్ట చర్యలు

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**8వ తరగతి చదివే ఆడపిల్లలకు సైకిల్స్ పంపిణీ**

**ఏదులాపురంలో జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి రూ. 110 కోట్లు మంజూరు**

**ఏదులాపురం మున్సిపల్ ప్రాంతంలో పర్యటించి పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో సైకిళ్లను పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి**



ఏదులాపురం మున్సి పాలిటీ, ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి మంగళవారం ఏదులాపురం జెడ్పీ హైస్కూల్ ఆవరణలో పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో ఖమ్మం రూరల్, ఏదులాపురం మునిసిపల్ పరిధిలో 8వ తరగతి చదివే ఆడ పిల్లలకు సైకిల్స్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత ఏడాది పాలేరు నియోజక వర్గంలోని 8 నుంచి 10వ తరగతి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే బాలికలకు సైకిల్స్ పంపిణీ చేశామని మంత్రి గుర్తు చేశారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఈ సంవత్సరం 8వ తరగతి వచ్చిన బాలికలకు, ఇంటర్ ప్రభుత్వ కళాశాలల్లో కొత్తగా చేరిన బాలికలకు సైకిల్స్ పంపిణీ చేస్తున్నామని అన్నారు. నేడు ఏదులాపురం మున్సిపాలిటీలో, ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో 3 డివిజన్ కలుపుకుని 191 సైకిల్స్ పంపిణీ చేస్తున్నామని అన్నారు. డ్రాప్ ఔట్ తగ్గాలని, బాలికల విద్య ప్రోత్సహించాలని వ్యక్తిగతంగా ట్రస్ట్ నుంచి అందిస్తున్నామని అన్నారు. పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు కల్పించాలనే లక్ష్యంతో తల్లిదండ్రులు కొవ్వొత్తుల కరిగి పోతూ, ఆర్థిక ఇబ్బందులు ఉన్నా మనల్ని చదివిస్తున్న అమ్మా, నాన్నలను గుర్తు చేసుకుంటూ మనం పెట్టుకున్న లక్ష్యాల సాధన దిశగా విద్యార్థులు కృషి చేయాలని, తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని అన్నారు. విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని అన్నారు. గతంలో గురుకులాల్లో పిల్లలకు సరైన ఆహారం పెట్టలేదని అన్నారు. ఎన్నికల సమయంలో హామి ఇవ్వకపోయినా గురుకులాల దుస్థితి చూసి 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిలను పెంచామని అన్నారు. విద్యార్థులలో ఉన్న నైపుణ్యాలను బయటకు తీసి జీవనోపాధి కల్పించేలా స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ ఏర్పాటు చేసామని తెలిపారు. పాలేరు నియోజక వర్గంలో 46 కోట్లతో ఐటిఐ మంజూరు చేయడం జరిగిందని, త్వరలో తిరుమలాయ పాలెం లో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

ఏదులాపురంలో గత ప్రభుత్వం పేరుకు జేఎన్టియూ కళాశాల మంజూరు చేస్తే మన ప్రభుత్వం రాగానే మొదటి విడత 110 కోట్లు మంజూరు చేసామని, త్వరలో ఈ పనులు పూర్తి చేస్తామని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో 200 కోట్లతో 3 వేలకు పైగా పిల్లలు చదువుకునేలా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ మంజూరు చేసుకున్నామని అన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన విద్యా రంగాన్ని బలోపేతం చేస్తూ, నూతనంగా మెగా డి.ఎస్సీ ద్వారా 11 వేల ఉపాధ్యాయులను ఇందిరమ్మ ప్రభుత్వం నియమించిందని, అంతేకాకుండా 30 వేలమంది టీచర్ల పదోన్నతులు, బదిలీలు పారదర్శకంగా పూర్తి చేసామని అన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పనులు పూర్తి చేస్తున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నేడు 191 సైకిల్స్ మంత్రి చేతుల మీదుగా అందుకుంటున్న విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత అందిస్తుందని అన్నారు. మన ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో ఏఐ ల్యాబ్ లను అన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా వంటి ప్రఖ్యాత కంపెనీలతో టై అప్ చేసుకొని ల్యాబ్స్ ఏర్పాటు చేసుకుంటున్నామని అన్నారు. మధ్యాహ్నం భోజనం నాణ్యత ఉండే విధంగా పర్యవేక్షిస్తున్నామని అన్నారు.

సీఎం ఆదేశాల మేరకు మధ్యాహ్న భోజనం వండే సమయంలో పొగ రాకుండా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా వంట జరిగేలా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. జూన్ 12న పాఠ్యాంశాలు వరకు బుక్స్ సంబంధించిన పుస్తకాలు పూర్తి స్థాయిలో అందించామని అన్నారు. ప్రైవేట్ కు దీటుగా మెరుగైన విద్య ప్రభుత్వ పాఠశాలలో అందే విధంగా చర్యలు చేపట్టామని అన్నారు. పిల్లలు బాగా చదువుకుని పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ విద్యాధికారి నాగ పద్మజ, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఏదులాపురం మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి, ఎంఇఒ శ్రీనివాసరావు, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాదబాబు, మద్దినేని స్వర్ణకుమారి, తమ్మినేని నవీన్, అంబటి సుబ్బారావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ నాయకులు మహ్మద్ మౌలానా, మద్ది మల్లారెడ్డి, మద్ది శ్రీనివాసరెడ్డి, భుక్యా సురేష్ నాయక్, శేషిరెడ్డి, చారి, వెంపటి రవి, జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డబల్ బెడ్రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అందించడమే లక్ష్యం

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంపై అధికారులతో సమీక్షించిన కలెక్టర్**

ఖమ్మం, ఆగష్టు 05, ప్రభాతవార్త



ఖమ్మం జిల్లాలో పెండింగ్ ఉన్న 1132 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అందించడమే లక్ష్యంగా కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని తన చాంబర్ లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంపై సంబంధిత అధికారులతో మంగళవారం చర్చించి పలు సూచనలు చేశారు. ఖమ్మం జిల్లాలో 7229 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు కాగా 6107 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తయ్యాయని, 655 ఇండ్లు పురోగతిలో ఉన్నాయని, 467 ఇండ్ల నిర్మాణం ప్రారంభించలేదని అధికారులు కలెక్టర్ కు నివేదిక అందించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..ప్రారంభం కాని 467 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మినహాయిస్తే ఖమ్మం జిల్లాలో 6762 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉంటాయని, వీటిలో 5630 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పటికే పూర్తి చేసి లబ్ధిదారులకు పంపిణీ చేశామని, మిగిలిన 1132 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారులకు పంపిణీ చేయడమే లక్ష్యంగా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం 260 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారులకు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని, 217 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తయి మౌళిక వసతుల కల్పన పెండింగ్ ఉన్నాయని, 655 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం వివిధ దశలలో ఉన్నాయని అన్నారు. రెవెన్యూ శాఖ పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు లబ్ధిదారుల ఎంపిక ప్రభుత్వ నిబంధనల ప్రకారం 10 రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. 217 ఇండ్ల వద్ద పెండింగ్ ఉన్న ఇన్ ఫ్రా పనులు యుద్ధ ప్రాతిపదికన ఆగస్టు నెలాఖరు వరకు పూర్తయ్యేలా ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు ర్యాండమైజేషన్ పద్ధతిలో కేటాయింపు జరగాలని అన్నారు. జిల్లాలో వివిధ దశల్లో ఉన్న 655 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఇండిపెండెంట్ గా ఉన్న 383 ఇండ్లను లబ్ధిదారులకు కేటాయించి ఇందిరమ్మ ఇండ్ల నమూనాలో లబ్ధిదారులే నిర్మించుకునేలా చూడాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రస్తుత స్థితిగతుల ఆధారంగా లబ్ధిదారుడికి ప్రభుత్వ సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జి+1, జి+2 మోడల్ లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు ప్రత్యేకంగా ప్రభుత్వం మంజూరు చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని అన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ట్రైబల్ వెల్ఫేర్, ఎన్.పి.డి.సి.ఎల్., పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయండి



**విద్యార్థుల భోజనం అంశంలో మరింత జాగ్రత్తలు తీసుకోవాలి**

**ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్**

ఖమ్మం, విద్యా విభాగం ఆగస్టు 5, ప్రభాత వార్త : గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆశ్రమ పాఠశాల, పోస్ట్ మెట్రిక్, ప్రీ మెట్రిక్, గురుకులాలు, ఈఎంఆర్ఎస్ పాఠశాలల్లో గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు సరఫరా చేస్తున్న అల్పాహారం, భోజనాల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని, కల్లూరు గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలో జరిగిన పరిణామాలు ఒక హెచ్చరికగా భావించి ఇకముందు ఇటువంటి పరిణామాలు పునరావృతం కాకుండా చూడవలసిన బాధ్యత సంబంధిత ప్రిన్సిపాల్, హెచ్ఎం, వార్డెన్లపై ఉందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఖమ్మం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఇన్స్టిట్యూషన్లలో పనిచేయుచున్న ప్రిన్సిపాల్, హెచ్ఎం వార్డెన్ లతో, ఐటిడిఏ పీవో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాఐటిడిఏ పీవో మాట్లాడుతూ, ఒకటిన్నర సంవత్సరాలుగా మన ఇన్స్టిట్యూషన్లో చదివే విద్యార్థినీ విద్యార్థుల చదువుపరంగా గాని, ఆహార విషయంలో గాని, ఆరోగ్య విషయంలో గానీ ఎటువంటి పొరపాట్లు జరగలేదని, కానీ ఈ మధ్యకాలంలో సిబ్బంది నిర్లక్ష్యం, వార్డెన్, హెచ్ఎం, ప్రిన్సిపాల్ ల అశ్రద్ధ వలన తప్పులు జరుగుతున్నాయని, ఇక ముందు ఇలా జరగకుండా చూసుకోవలసిన బాధ్యత మీపై ఉందని అన్నారు. కమిషనర్ జాయిన్ అయి వారం రోజులు కూడా కాలేదని ఈ లోపల మన జిల్లాలో ఉన్న ఇన్స్టిట్యూషన్లో ఇటువంటి తప్పులు దొర్లడం చాలా క్షమించరాని విషయమని, ఎవరిని ఉపేక్షించమని ఇకముందు ఇటువంటి పరిణామాలు ఏ ఇన్స్టిట్యూషన్లో జరిగిన ఆ సిబ్బందిపై క్రిమినల్ కేసులు పెట్టి శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, విద్యార్థులకు అందించే ఫుడ్ విషయంలో ప్రభుత్వం చాలా సీరియస్ గా ఉందని అన్నారు. ప్రతి ఇన్స్టిట్యూషన్లో ఫుడ్ విషయంలో ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని, వండిన ఆహారాన్ని ముందుగా ప్రిన్సిపాల్, హెచ్ఎం, వార్డెన్, ఉపాధ్యాయులు తిన్న తర్వాతనే సర్టిపై చేసి పిల్లలకు పెట్టాలని, పిల్లలు భోజనాలు చేసిన తర్వాత అస్వస్థకు గురి అయితే సర్టిపై చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. వంటగది, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, వారానికి ఒకసారి హెచ్ఎం, వార్డెన్, టీచర్లు, విద్యార్థినీ విద్యార్థులు ఐకమత్యంగా ఉండి శ్రమదానం చేసుకొని పరిసరాలలో మొక్కలు నాటించాలని, జి సి సి నుండి సరఫరా అయ్యే బియ్యం పప్పులు అన్ని సక్రమంగా చూసుకోవాలని ఏమైనా నాసిరకంగా ఉంటే వాపస్ చేసి వెంటనే ఏటీడీవోకు తెలియజేయాలని, పిల్లల చదువుకు భంగం కలగకుండా చూడాలని, ప్రిన్సిపాల్, హెచ్ఎం, వార్డెన్ సిబ్బంది అందరూ స్థానికంగా ఉండాలని, ఆర్ సి ఓ లు, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు, ఏటీడీవోలు, ఐటీడీఏ నుంచి నియమించబడ్డ స్పెషల్ ఆఫీసర్లు, ఎస్ సి ఆర్ పి లు వారానికి తప్పనిసరిగా మూడు ఇన్స్టిట్యూషన్లు సందర్శించి ఇన్స్టిట్యూషన్ యొక్క బాగోగులు పిల్లలను అడిగి తెలుసుకోవాలని, ఇకముందు ఫుడ్ పాయిజన్, పిల్లలతో మాట్లాడిన వీడియోలకు సంబంధించిన చిత్రాలు నా దృష్టికి వస్తే అందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రతి ఇన్స్టిట్యూషన్లో 100!! కొత్త మెనూ అమలు చేసి పిల్లలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, పాఠశాలలకు, వసతి గృహాలకు ఏమైనా మరమ్మతులు ఉంటే చేయిస్తామని అన్నారు. ఈ సమావేశంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ విజయలక్ష్మి, ఆర్సీఓ గురుకులం అరుణకుమారి, ఏటీడీవోలు సత్యవతి, భారతిదేవి, ఖమ్మం జిల్లాలోని ప్రిన్సిపాల్, హెచ్ఎం, వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.